నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com



హైదరాబాద్ | మంగళవారం 1-12-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-2020 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :27 | సంచిక:104 | పేజీలు: 4 | వెల: రూ.1/-

కొత్త వ్యవసాయ చట్టాలను సమర్థించుకున్న ప్రధాని

హైదరాబాద్, నవంబర్ 30: కొత్తగా తెచ్చిన వ్యవసాయ చట్టాలను ప్రధాని మోదీ మరోసారి సమర్థించుకున్నారు. వారణాసిలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతుల మెదళ్లలో దశాబ్దాల నుంచి కొన్ని అపోహలు ఉండిపోయాయని, అయితే రైతుల్ని మోసం చేయాలని తాము భావించడం లేదని, కొత్త చట్టాలు.. పాత విధానాలను అడ్డుకోలేవు అని, గంగా నది తీరం నుంచి మాట్లాడుతున్నానని, తమ ఉద్దేశాలు కూడా గంగా నదిలా పవిత్రంగా ఉన్నాయని మోదీ అన్నారు. ఒకవేళ అంతకుముందు ఉన్న మార్కెటింగ్ వ్యవస్థే ఉత్తమమైనదని గ్రహిస్తే, మరి ఈ కొత్త చట్టాలు ఎలా అడ్డుకుంటాయని ఆయన అడిగారు. కొత్త మార్కెట్ విధానంతో సాంప్రదాయ మండీలకు ఎటువంటి నష్టం ఉండదని మోదీ అన్నారు. కనీస మద్దతు ధర కూడా మారదని ఆయన తెలిపారు. సంస్కరణలు అనేవి రైతులకు కొత్త అవకాశాలను ఇచ్చిందని, రక్షణ కల్పించిందన్నారు.

జాతీయంగా, అంతర్జాతీయంగా రైతులకు మార్కెట్ కల్పిస్తున్నామని మోదీ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి రైతులకు పూర్తి లబ్ధి చేకూరాలని, భారత్‌లో తయారవుతున్న వ్యవసాయ ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా మంచి గిరాకీ ఉందని, మరి రైతులకు అలాంటి మార్కెట్ అందుబాటులో ఉండకూడదా అని ఆయన అన్నారు. గతంలో మండీల బయట జరిగే లావాదేవీలను అక్రమంగా భావించేవారని, అయితే ఆ విధానం చిన్న రైతులకు వ్యతిరేకంగా ఉండేదని, ఎందుకంటే వారు మండీలకు వచ్చేవారు కాదు అని, అయితే కొత్త చట్టాలతో చిన్న చిన్న రైతులు కూడా మండీల బయట తమ ఉత్పత్తులను అమ్ముకునే వీలు ఉంటుందని ప్రధాని తెలిపారు. రైతు వ్యతిరేకులు మాత్రమే కొత్త చట్టాలను నిరసిస్తున్నారని ఆయన విపక్షలపై మండిపడ్డారు.

కొత్త సంస్కరణలు రైతులకు కొత్త అవకాశాలు కల్పించాయన్నారు. ఆ సంస్కరణలకు రైతులకు న్యాయరక్షణ కూడా ఏర్పడిందన్నారు. గతంలో రైతు రుణమాఫీ లాంటి పథకాలను ప్రకటించేవారని, కానీ ఆ ఫలాలు అందరికీ అందేవి కావుఅని మోదీ అన్నారు. తాము కల్పిస్తున్న స్వేచ్ఛ వల్ల.. రైతులు తమ ఉత్పత్తులను అధిక ధరకే అమ్మే అవకాశం ఉంటుందన్నారు. కనీస మద్దతు ధరను 1.5 రెట్లు పెంచాలన్న స్వామినాథన్ కమిషన్ ప్రతిపాదన అమలు చేశామన్నారు. రైతులకు తమ బ్యాంక్ అకౌంట్లలో ఆ ఫలాలు చేరినట్లు ప్రధాని తెలిపారు. గతంలో ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకించేవారని, కానీ ఇప్పుడు వదంతులే ప్రతిపక్షాలకు ఆధారమయ్యారన్నారు. తమ నిర్ణయాలు బాగున్నా.. వాటికి తప్పుగా చిత్రీకరిస్తున్నారన్నారు.

నేడే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు

హైదరాబాద్,నవంబర్30(ఆర్ఎన్ఎ): గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలకు రంగం సిద్ధమయ్యింది. డిసెంబర్ ఒకటిన మంగళవారం జరిగే పోలింగ్ కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఏర్పాట్లు పూర్తిచేసింది. ఆదివారం సాయంత్రమే ప్రచారం ముగిసింది. సోమవారం ఇంటింటి ప్రచారంలో నేతలు నిమగ్నమయ్యారు. ఇకపోతే బ్యాలెట్ పత్రాల ద్వారా పోలింగ్ జరుగనుండడంతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కరోనా నేపథ్యంలో ప్రత్యేక రోణ చర్యలు చేపట్టారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గ్రేటర్ ఎన్నికల పోలింగ్ జరుగుంది. కరోనా నేపథ్యంలో ఈసారి బ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికలు జరుగుతున్నాయి. మొత్తం 150 డివిజన్లలో 9101 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నిక బరిలో 1122 మంది అభ్యర్థులు వివిధ పార్టీల నుంచి పోటీ పడుతున్నారు. ఇందులో అత్యధికంగా జంగంమెట్ డివిజన్‌లో 20 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఉప్పల్, బార్కస్, జీడిమెట్ల, నవాబ్‌సాహెబ్‌కుంట, టోలీచౌకి డివిజన్లలో అత్యల్పంగా ముగ్గురు అభ్యర్థులు బరిలో ఉన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద కరోనా మార్గదర్శకాలు పాటించాలని ఎస్ఈసీ ఆదేశాలు జారీచేసింది. ప్రతి ఒక్కరు విధిగా మాస్కు ధరించాలని ఎస్ఈసీ సూచించింది. 80 ఏండ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించింది. కరోనా బాధితులకు కూడా పోస్టల్ బ్యాలెట్ వినియోగదించేకునే అవకాశం కల్పించింది. దీంతో మొత్తం 2831 మంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. కరోనా బాధితులు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు ఓటేసేందుకు అనుమతివ్వనున్నారు. మంగళవారం ఉదయం 5.30 గంటలకు ఎన్నికల సిబ్బంది సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో సిద్ధంగా ఉండాలని జీహెచ్ఎంసీ ఎన్నికల అథారిటీ, కమిషనర్ లోకేష్ కుమార్ ఆదేశించారు. ఆరు గంటలకు పోలింగ్ ఏజెంట్లు హాజరు కావాలని ఆయన కోరారు. ఉదయం 6 నుంచి 6.15వరకు మాక్ పోలింగ్ ఉంటుందన్నారు. ఉదయం 6.55కి బ్యాలెట్ బాక్స్‌లను సీజ్‌చేసి ఏడు గంటలకు పోలింగ్‌ను ప్రారంభిస్తారు. సాయంత్రం ఐదు గంటలకు పోలింగ్ పూర్తవుతుంది. కోవిడ్-19 పాజిటివ్ ఉండి పోస్టల్ బ్యాలెట్ పొందలేనివారికి ప్రత్యేక క్యూలైన్ ద్వారా ఓటువేసే అవకాశం కల్పించనున్నారు. ఆరు గంటలలోపు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నవారికి ఓటువేసే అవకాశం కల్పిస్తారు. ఓటరు గుర్తింపు కార్డు లేని ఓటర్లకు ఎంపికచేసిన 21 ఇతర గుర్తింపు కార్డులు ఉన్నా ఓటింగ్‌కు అవకాశం ఉంటుంది. ప్రతి పోలింగ్ కేంద్రంలో వృద్ధులు,

పోలింగ్ కోసం ఇసి పకడ్బందీగా ఏర్పాట్లు
ఉదయం7 నుంచి పోలింగ్ ప్రారంభం
కరోనాతో ప్రత్యేక ఏర్పాట్లు చేసిన అధికారులు



వికలాంగులకు ప్రత్యేక క్యూలైన్లు ఉంటాయి. అలాగే, ప్రతి పోలింగ్ స్టేషన్‌లో అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు కల్పించారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా పట్టణ ప్రాంతాల్లో సాధారణంగా ఓటింగ్ శాతం తక్కువగా ఉంటోంది. అందులోనూ గ్రేటర్ ఎన్నికల్లో పట్టణవాసులు పోలింగ్ కేంద్రాలకు రావడానికి అంతగా ఆసక్తి చూపడం లేదు. ఈసారి ఆదివారం, కార్తిక సోమవారం, పోలింగ్.. ఇలా వరుసగా మూడురోజులు సెలవులు రావడంతో ఇప్పటికే చాలామంది సెలవులకు చెక్కేశారు. దీంతో ప్రతిఒక్కరు ఓటు వేసేలా, గ్రేటర్ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు జీహెచ్ఎంసీ పెద్ద ఎత్తున చైతన్య కార్యక్రమాలను చేపట్టింది. ఓటరు స్లిప్పులను సులభంగా పొందడమే కాకుండా పోలింగ్ కేంద్రం రూట్ మ్యాప్ కూడా తెలుసుకునేందుకు ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. ఓటు హక్కు వినియోగం ఆవశ్యకతపై కూడా పలు కార్యక్రమాలను నిర్వహించింది. గత గ్రేటర్ ఎన్నికల్లో 45 శాతం మాత్రమే ఓటింగ్ నమోదు కావడంతో ఈసారి దాన్ని గణనీయంగా పెంచాలని నిర్ణయించారు. ఓటింగ్‌ను పెంచేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టింది. నేడు జరిగే గ్రేటర్ పోలింగ్‌లో మొత్తం 74,44,260 మంది ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. ఇందులో 38,77,688 మంది పురుషులు, 35,65,896 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. మరో 676 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. ఇందులో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో అత్యధికంగా 79,290 మంది ఓటర్లు, రామచంద్రాపురం డివిజన్‌లో అత్యల్పంగా 27,998 మంది ఓటర్లు ఉన్నారు. పోలింగ్ కోసం 48 వేల మంది సిబ్బందిని వినయోగించనున్నారు. 14 మంది సాధారణ పరిశీలకులు, 38 మంది వ్యయపరిశీలకులు, 60 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 30 సర్వెలెన్స్ బృందాలు, మొత్తం 30 డీఆర్‌సీ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

గ్రేటర్ ఎన్నికల్లో టిఆర్ఎస్,బిజెపిల మధ్యే ప్రధాన పోటీ

పలు ప్రాంతాల్లో పోటీ ఇస్తున్న కాంగ్రెస్
మొత్తంమీద త్రిముఖ పోటీతో సర్వత్రా ఆసక్తి
సెటిలర్స్ ఓట్లపై అన్ని పార్టీల గురి

హైదరాబాద్,నవంబర్30(ఆర్ఎన్ఎ): గ్రేటర్ ఎన్నికల్లో ప్రధానంగా త్రిముఖ పోటీ నెలకొంది. కొన్నిచోట్ల మజ్లిస్ కారణంగా చతుర్ముఖ పోటీ కూడా ఉంది. ప్రధానంగా అధికార టిఆర్ఎస్, బిజెపిల మధ్యనే పోటీ నెలకొంది. గెలుపు కోసం అన్ని పార్టీల అభ్యర్థులు ఆదివారం వరకు పోటాపోటీ ప్రచారం నిర్వహించారు. తావే గెలుస్తామంటూ లెక్కలు వేసుకుంటున్నారు. చాలా ప్రాంతాల్లో టీఆర్ఎస్, బీజేపీ మధ్యే నువ్వా నేనా.. అనేలా పోటీ ఉండగా.. అక్కడక్కడా కాంగ్రెస్ పోటీ ఇస్తోంది. కొన్ని ప్రాంతాల్లో త్రిముఖ పోటీ నెలకొంది. అభివృద్ధి పథకాలు, సిట్టింగ్‌లు, క్యాడర్ టీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉండగా.. వరదలు, రూ.10 వేల ఆర్థిక సాయం, దుబ్బాక ఓటమి బీజేపీకి కలిసొచ్చే అంశాలుగా చూస్తున్నారు. ఇకపోతే ఇప్పటి వరకు సెటిలర్లు టిఆర్ఎస్‌కు ఓటేస్తూ వచ్చారు. ఈ సారి ఎవరికి ఓటేస్తారన్నది చర్చగా మారింది. వివిధ ప్రాంతాల్లో వారి ఓట్లు గణనీయంగా ఉన్నాయి. కూకట్‌పల్లి, కొంపల్లి, అమీర్ పేట తదితర ప్రాంతాల్లో వారిదే పైచేయిగా ఉంది. వారి ఓట్ల కోసం నేతలు తీవ్రంగా పాటుపడ్డారు. పాతబస్తీలో అత్యధిక స్థానాలు మజ్లిస్ పార్టీకే అనుకూలంగా ఉన్నాయి. చాలా ప్రాంతాల్లో సెటిలర్లు, ఉత్తర భారతీయులు, ముస్లిం మైనార్టీ ఓటర్లు ఏ పార్టీ వైపు మొగ్గుచూపినా అంచనాలు తారుమారయ్యే అవకాశం ఉంది. గత ఎన్నికల్లో కేపీహెచ్‌బీ డివిజన్ మినహా మిగిలిన అన్ని డివిజన్లను టీఆర్ఎస్ కైవసం చేసుకుంది. కేపీహెచ్‌బీలో టీడీపీ నుంచి గెలుపొందిన కార్పొరేటర్ కూడా టీఆర్ఎస్‌లో చేరిపోయారు. కేపీహెచ్‌బీ కాలనీలో అధికార టీఆర్ఎస్, బీజేపీకి హోరాహోరీ పోరు నడుస్తోంది. తలసాని ప్రతానిధ్యం వహిస్తున్న సత్‌నగర్ నియోజకవర్గం పరిధిలో ఆరు డివిజన్లు ఉన్నాయి. సనత్‌నగర్, అమీర్‌పేట, బేగంపేట, రాంగోపాల్‌పేట, బన్సీలాల్‌పేట లతో పాటు మోండా(పార్ట్) డివిజన్లు విస్తరించి ఉన్నాయి. సనత్‌నగర్ డివిజన్‌లో టీఆర్ఎస్, బీజేపీ మధ్య పోటీ నెలకొంది. ఈ డివిజన్‌లో సెటిలర్స్ ఓటు బ్యాంక్ కీలకం. అమీర్‌పేట డివిజన్‌కు వచ్చేసరికి టీఆర్ఎస్?బీజేపీ నువ్వా నేనా అన్నట్లుగా ఉన్నాయి. ఇక్కడి నుంచి పోటీలో ఉన్న టీఆర్ఎస్ అభ్యర్థికి రాజకీయ అనుభవంతో పాటు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అండదండలు పుష్కలంగా ఉన్నాయి. నార్త్ ఇండియన్స్ ఓటు బ్యాంకుపై తమకే అన్న ధీమాతో బీజేపీ నేతలు ఉన్నారు. సెటిలర్స్ బీజేపీ వైపు మొగ్గు చూపుతారన్న భావనలో ఉన్నారు. శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో ఏడు డివిజన్లు ఉన్నాయి. ప్రధానంగా టీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థుల మధ్యనే పోటీ నెలకొంది. ఓవరాల్‌గా ఎక్కువ స్థానాలు టీఆర్ఎస్ కైవసం చేసుకునే అవకాశం ఉంది. ఉత్తరాదివారు పోలింగ్‌లో పాల్గొంటేనే బీజేపీ పోటీ ఇవ్వగలుగుతుంది. ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఆరు డివిజన్లు బంజారాహిల్స్‌లో టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఖైరతాబాద్ డివిజన్‌లో టీఆర్ఎస్ బలంగా ఉన్నప్పటికీ బీజేపీ చాపకింద నీరులా కొంత విస్తరిస్తోంది. హిమాయత్‌నగర్ డివిజన్‌లో బీజేపీ వర్సెస్ టీఆర్ఎస్ అన్నట్లుగా పోరు సాగుతోంది. అత్యధికంగా వ్యాపారులు, కాలనీలు, ఉన్నత విద్యావంతులు ఉండటంతో వారు ఎక్కువగా బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. సికింద్రాబాద్‌లోని అనేక డివిజన్లలో పోటీ టిఆర్ఎస్, బిజెపిల మధ్యనే ఉంది. స్థానిక ఎమ్మెల్యే సాయన్న తన కూతురు లాస్యనందిత పోటీ చేస్తున్న ముషీరాబాద్ నియోజకవర్గం లోని కవాడిగూడ డివిజన్‌లో ప్రచారానికే పరిమతం అయ్యారు. మూసారంబాగ్‌లో టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మధ్య త్రిముఖ పోటీ ఉంది. గోషామహాల్ నియోజకవర్గంలోని ఆరు డివిజన్లు ఉన్నాయి. బేగంబజార్ డివిజన్‌లో టీఆర్ఎస్, బీజేపీల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఐదు డివిజన్లు ఉన్నాయి. తార్నాకలో టీఆర్ఎస్ అభ్యర్థి మోతె శ్రీలతారెడ్డి, బీజేపీ అభ్యర్థి బండ జయసుధరెడ్డి మధ్యే పోటీ.. బౌద్ధనగర్‌లో టీఆర్ఎస్ అభ్యర్థి కంది శైలజ, బీజేపీ అభ్యర్థి మేకల కీర్తి మధ్య పోటీ ఉంది. ఐదు డివిజన్లలో బస్తీలు ఎక్కువగా ఉన్నాయి. బస్తీల ఓట్లు కీలకంగా మారనున్నాయి. కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలో మొత్తం ఎనిమిది డివిజన్లు ఉండగా ప్రధాన పార్టీల మధ్య పోటీ తీవ్రతరంగా ఉంది. కొన్నిచోట్ల ద్విముఖ పోటీ నెలకొనగా, మరికొన్ని డివిజన్లలో త్రిముఖ పోటీ నెలకొంది. అంబర్‌పేట నియోజకవర్గంలో ఐదు డివిజన్లలో టీఆర్ఎస్, బీజేపీ మధ్యే పోటీ నెలకొంది. కాచిగూడ డివిజన్‌లో టీఆర్ఎస్, బీజేపీ మధ్యే పోటీ ఉంది. టీఆర్ఎస్ సిటింగ్ కార్పొరేటర్ రెబల్ అభ్యర్థిగా బరిలో ఉండటంతో బీజేపీ కాస్త అనుకూలంగా మారినా పోటీ తీవ్రంగానే ఉంది.నల్లకుంట డివిజన్‌లో టీఆర్ఎస్, బీజేపీ మధ్యే పోటీ ఉంది. ఉప్పల్ నియోజకవర్గంలో పది డివిజన్లు ఉన్నాయి. కాప్రా డివిజన్‌లో టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌లు విజయం కోసం కష్టపడుతున్నా.. అధికార టీఆర్ఎస్, బీజేపీ మధ్యే పోటీ అధికంగా ఉంది. ముషీరాబాద్ నియోజకవర్గంలో ఆరు డివిజన్లు ఉన్నాయి. ఐదు డివిజన్లలో టీఆర్ఎస్, బీజేపీల మధ్య తీవ్ర పోటీ నెలకొనగా.. భోలక్‌పూర్ డివిజన్‌లో మాత్రం ఎంఐఎం, టీఆర్ఎస్, బీజేపీల మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఐదు డివిజన్లు ఉన్నాయి. రాజేంద్రనగర్‌లో టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ మధ్య త్రిముఖ పోటీ ఉంది. ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో 11 డివిజన్లలో పోటీ తీవ్రంగా ఉంది. అన్ని డివిజన్లలో టీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు నువ్వా నేనా..? అనే రీతిలో ప్రచారంతో పాటు ఓటర్లను ఆకట్టుకునే పనిలో ఉన్నారు. వనస్థలిపురం, బీఎన్‌రెడ్డి, గడ్డిఅన్నారం, చైతన్యపురి డివిజన్‌లలో ఉద్యోగులు, ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఓటర్లు కీలకం కానున్నారు. మల్కాజిగిరి డివిజన్‌లో టీఆర్ఎస్, బీజేపీ మధ్య పోటీ ఉంది. టీఆర్ఎస్ నుంచి అభ్యర్థి జగదీష్‌గౌడ్ రెండవసారి పోటీ చేస్తుండగా.. బీజేపీ అభ్యర్థి పూరపల్లి శ్రవణ్ మొదటిసారి పోటీలో ఉన్నారు. బ్రాహ్మణ సామాజికవర్గం ఓట్లు అధికంగా ఉన్నాయి.

మీడియాపై దాడికి యత్నం

హైదరాబాద్,నవంబర్30(ఆర్ఎన్ఎ): గ్రేటర్ నియోజకవర్గంలో నల్లకుంట డివిజన్ నర్సింహ బస్తీలో టీఆర్ఎస్ నాయకులు విచ్చలవిడిగా డబ్బులను పంపిణీ చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకుని కవరేజ్‌కు వెళ్లిన మీడియా ప్రతినిధులపై దాడికి ప్రయత్నించారు. ఈ ఘటనపై నల్లకుంట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

ఎస్ఈసీకి టీఆర్ఎస్ ఫిర్యాదు

హైదరాబాద్ ,నవంబర్30: ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తున్న రాజ్ న్యూస్ ఛానల్‌పై చర్యలు తీసుకోవాల్సిందిగా టీఆర్ఎస్ కోరింది. ఈ మేరకు టీఆర్ఎస్ ప్రతినిధుల బృందం నేడు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ సి. పార్థసారథిని కలిసి విజ్ఞాపన పత్రం అందజేసింది. రాజ్‌న్యూస్ ఛానల్ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్, టీఆర్ఎస్ పార్టీపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు కథనాలు ప్రసారం చేస్తుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. సదరు ఛానల్‌పై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోను భరత్‌కుమార్, కల్యాణ్‌రావు, రాము పాల్గొన్నారు.

బండి ఆరోపణలపై సజ్జనార్ ఆగ్రహం

డబ్బులు పంచితే చెప్పాలని వెల్లడి
విమర్శలు చేయడం సరికాదని వ్యాఖ్య
ఎన్నికల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు చేసామని వివరణ

హైదరాబాద్,నవంబర్30(ఆర్ఎన్ఎ): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వ్యాఖ్యలపై సీపీ సజ్జనార్ సీరియస్ అయ్యారు. పోలీసులపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై విచారణ చేస్తున్నామన్నారు. బాధ్యతగల వ్యక్తులు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. బండి సంజయ్‌పై లీగల్ ఒపినియన్‌కు వెళుతున్నామన్నారు. కేసులు పక్కాగా నమోదు చేస్తామని సజ్జనార్ తెలిపారు. డబ్బులు పంచుతునట్టు సమాచారం ఉంటే పోలీసులకు సమాచారమివ్వాలి.. కానీ నేరుగా నేతలు ఇంకో పార్టీ స్థావరాలపైకి వెళ్లొద్దని సీపీ సజ్జనార్ సూచించారు. ఇకపోతే జీహెచ్ఎంసీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సైబరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ తెలిపారు. బల్దియా ఎన్నికల కోసం 13,500 మంది పోలీసులతో అన్ని భద్రతాపరమైనా ఏర్పాట్లు చేశామని అన్నారు. వీరిలో 10,500 మంది సివిల్, 3000 మంది ఏఆర్ సిబ్బంది ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు.జీహెచ్ఎంసీ ఎన్నికల్లో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి మూడు సార్లు తర్ఫీదు ఇచ్చామన్నారు.

ఎలక్షన్ కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం అన్ని ప్రాంతాల్లో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. నార్మల్, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ఎస్ఐ, సీఐ స్థాయి అధికారి, ఏసీపీ, ఏడీసీపీ, డీసీపీల నేతృత్వంలో భద్రత ఏర్పాటు చేశామన్నారు. 38 స్టయికింగ్ ఫోర్స్, 11 స్పెషల్ స్టయికింగ్ ఫోర్స్, 9 సీపీ రిజర్వ్ టీమ్స్, 11 ఫ్లయింగ్ స్క్వాడ్స్, 11 స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లు అందుబాటులో ఉంటాయన్నారు. 73 హైపర్ సెన్సిటివ్ పికెట్‌లు నియమించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని సజ్జనార్ అన్నారు. హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద ఒక ఎస్ఐ, 4 ఏఆర్ సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో 38 వార్డ్‌లు, 2,437 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి.

1,421 నార్మల్ పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయన్నారు. అలాగే తమ పరిధిలో 766 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లు, 250 అత్యంత సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లు ఉన్నాయన్నారు. ఈ మేరకు 177 మొబైల్ పార్టీలతో నిరంతరం మానిటరింగ్ చేస్తున్నామన్నారు. ఇకపోతే సైబరాబాద్ పరిధిలో 15 బార్డర్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. 587 లైసెన్సెడ్ గన్స్ డిపాజిట్ చేయడం జరిగిందని, 369 మంది రౌడీ షీటర్‌లను బైండోవర్ చేశామన్నారు. రూ.15 లక్షలు విలువ చేసే 396 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు.

ప్రతి పోల్‌ల్లింగ్ స్టేషన్‌కు జియో ట్యాగింగ్ చేసి, సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. పెండింగ్‌లో ఉన్న 24 మంది పై నాన్ బెయిలబుల్ వారెంటీలు ఎగ్జిక్యూట్ చేశామని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద సిసిటివి లు ఏర్పాటు చేసి వాటిని ఎలక్ట్రానిక్ ఎ÷-లాట్ ఫామ్ ద్వారా అనుసంధానం చేశాం. జియో ట్యాగింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాన్ని అనుసంధానం చేశాము. 1 లక్ష నీసీ కెమెరాలు ద్వారా సమస్యాత్మక ప్రాంతాలను మానిటరింగ్ చేస్తున్నాము. డీసీపీ, ఏసీపీ ఆఫీస్‌లో రౌండ్ ది క్లాక్ నిరంతర పర్యవేక్షణ ఉంచాము. ఎన్నికల అనంతరం లైవ్ స్ట్రీమింగ్ ద్వారా స్ట్రాంగ్ రూమ్ వద్ద నిఘా ఉంచామన్నారు.

ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ఉంటుంది. ఓటర్‌లు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఓటర్లను తరలించడం చట్ట విరుద్ధం అలా చేస్తే వాహనాలు సీజ్ చేస్తామని, కోవిడ్ నియమ నిబంధనలు పాటించి ఓటింగ్‌లో పాల్గొనాలన్నారు.

భక్తజన సంద్రం..తుంగభద్ర పుష్కర ఘాట్లు

జోగులాంబ గద్వాల /ఆలంపూర్, నవంబర్ 30: తుంగభద్ర పుష్కరాలు 11వ రోజుకి చేరుకోవడంతో భక్తులతో ఆలంపూర్ తుంగభద్ర పుష్కర ఘాట్ జనసంద్రంగా మారింది. అలాగే 5వ శక్తి పీఠం జోగులాంబ బాలబ్రహ్మేశ్వర ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. జోగులాంబ గద్వాల జిల్లాలో తుంగ భద్రా పుష్కరాలు తుది దశకు చేరుకోవడంతో ఆంధ్రప్రదేశ్ కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పుష్కర స్నానానికి తరలివస్తున్నారు.కార్తీక సోమవారం కావడంతో భక్తులు పుష్కర స్నానం ఆచరించి దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో నదిలో పదులుతున్నారు. ఆలంపూర్‌లోని 5వ శక్తి పీఠం జోగులాంబ బాలబ్రహ్మేశ్వర ఆలయాల దర్శనానికి భక్తులు ఉదయాన్నే బారులు తీరారు.

నేను శివసేనలో చేరడం లేదు: ఊర్మిళ

ముంబై, నవంబర్ 30: తాను శివసేనలో చేరుతున్నట్లు వస్తున్న వార్తలను ఖండించింది బాలీవుడ్ నటి ఊర్మిళ మటోండ్కర్. మంగళవారం ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాక్రే సమక్షంలో ఆమె శివసేనలో చేరనున్నట్లు సోమవారం ఉదయం వార్తలు వచ్చాయి. అయితే ఇదే అంశంపై తాము ఊర్మిళను ప్రశ్నించినప్పుడు.. తాను శివసేనలో చేరడం లేదు అని స్పష్టంగా చెప్పినట్లు డీఎన్ఏ పత్రిక వెల్లడించింది. 2019లో కాంగ్రెస్ తరపున ముంబై నార్త్ నుంచి లోక్‌సభకు పోటీ చేసి ఓడిపోయిన ఊర్మిళ.. తర్వాత ఆ పార్టీకి కూడా గుడ్‌బై చెప్పింది. తాజాగా ఆమె ఉద్ధవ్ సమక్షంలో పార్టీలో చేరుతున్నట్లు ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడైన హర్షల్ ప్రధాన్ వెల్లడించినట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా చెప్పింది. అంతేకాదు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవికి ఊర్మిళ పేరును కూడా ప్రతిపాదిస్తూ గవర్నర్ బీఎస్ కోషియారీకి ఆమె పేరును పంపినట్లు కూడా అందులో ఉంది. కానీ తాను మాత్రం శివసేనలో చేరబోవడం లేదని ఊర్మిళ చెప్పడం గమనార్హం.

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని నగరంలో శివాలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ కవిత

చరిత్రలో నేటినిజం

కలం బాధిత వ్యక్తుల కొరకే
బాధితుల లాప్టాంగ బాకీ లేకు వటూడన
భూధర సుతవ దుర్గ మ్మగ
మేధావి నిధియై వెలుగును "మేధాపాట్కర్" !!

(డిసెంబర్ 1 మేధాపాట్కర్ జననం..)

-రాధశ్రీ

సెల్: 9494481210



గ్రేటర్ ఫలితాలతో మారనున్న రాజకీయ సమీకరణాలు

నేటినిజం
మంగళవారం 1-12-2020

గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల ఫలితాల తరావాత రాజకీయ సమీకరణాలకు తెలంగాణ వేదిక కానుంది. ఇక్కడి నుంచే రాజకీయ సమీకరణాలకు పునాది పడడం ఖాయంగా కనిపిస్తోంది. గ్రేటర్ ఫలితాలు టిఆర్ఎస్‌కు అనుకూలంగా వచ్చినా..వ్యతిరేకంగా వచ్చినా తక్షణ చర్యలకు సిఎం కెసిఆర్ రంగం సిద్ధం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే కెసిఆర్ జాతీయ రాజకీయాలకు శ్రీకారం చుట్టడం ఖాయంగా కనిపిస్తోంది. గ్రేటర్ ఫలితాలు టిఆర్ఎస్‌కు అనుకూలంగా వస్తే అధికారాన్ని కెటిఆర్‌కు అప్పగించి,జాతీయ రాజకీయాల్లో కెసిఆర్ చురుకుగా వ్యవహరించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అలాగే ప్రతికూల ఫలితాలు వచ్చినా మరింత కసితో బిజెపిపై యుద్ధం ప్రకటించి ముందుకు సాగే పరిణామాలు ఉంటాయి. కెటిఆర్ నాయకత్వ పటిమ ప్రదర్శిస్తున్న నేపథ్యంలోఓ అధికార బదలాయింపు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. టిఆర్ఎస్ వ్రేణులు కూడా కెటిఆర్ నాయకత్వానికి ఇప్పటికే తలొంచి పనిచేస్తున్నారు. అందుకే గ్రేటర్ ఫలితాలు ఎలా ఉన్న కెసిఆర్ మాత్రం జాతీయ రాజకీయాల్లోకేంద్రబిందువు కానున్నారని గులాబీ నేతలు వాదిస్తున్నారు. అలాగే కెటిఆర్‌కు ప్లాలు అప్పగించడమే తరువాఇ అన్న నిర్ణయానికి వచ్చారు. రాష్ట్రంలో తన అధికారానికి బీజేపీ నుంచి సవాల్ ఎదురు కావడంతో బిజెపికి వ్యతిరేకంగా పోరాడాలన్నది సిఎం కెసిఆర్ సంకల్పంగా ఉంది. తనపై యుద్ధం ప్రకటించిన బిజెపిపై ముఖ్యమంత్రి కేసీఆర్‌కు భారతీయ జనతా పార్టీపై ఆగ్రహంగా ఉన్నారు. గతకొంత కాలంగా ఆయన తన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా కేంద్ర సాయంలో నిర్లక్ష్యం, జిఎస్టీ చెల్లింపులు, తదితర అంశాలు కూడా ఇందుకు కారణంగా చూడాలి. భారతీయ జనతాపార్టీకి వ్యతిరేకంగా యుద్ధం చేస్తానని, జాతీయస్థాయిలో బీజేపీ వ్యతిరేక పార్టీలను కూడగడతానని ఇప్పటికే ప్రకటించారు. మమతా బెనర్జీ, స్టాలిన్, శివసేనల మద్దతు పూర్తిగా లభించగలదు. కాంగ్రెస్ బలహీనపడడం కూడా కెసిఆర్‌కు కలసివచ్చే అవకాశంగా రాజకీయ నిపుణులు అంచనా వేస్తున్నారు. బిజెపిపై రైతులు, తదితర కార్మిక వర్గాలు కూడా వ్యతిరేకంగా ఉన్నాయి. వీరందరినీ కలుపుకుంటే బిజెపికి చెక్ పెట్టవచ్చని అంటున్నారు. ఈ క్రమంలో డిసెంబర్ నెలలో నాలుగు ప్రాంతీయ పార్టీల నాయకులతో హైదరాబాద్‌లో సమావేశం ఏర్పాటు చేస్తానని కూడా చెప్పుకొచ్చారు. జాతీయ రాజకీయాల్లోకి వెళతానని కేసీఆర్ ప్రకటించడం ఇదే మొదటిసారి కాదు. అడపాదడపా ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారు. జాతీయస్థాయిలో ఫెడరల్ ఫ్రంట్ అంటూ కొన్ని రోజులు హడావిడి చేశారు. తర్వాత సొంతంగా జాతీయ పార్టీ ప్రారంభించే ఆలోచన చేస్తున్నట్టు కూడా కనిపించారు. త్వరలోనే బెంగాల్లో ఎన్నికలు జరుగనున్నాయి. మరోవైపు జమిలి ఎన్నికలంటూ ప్రధాని మోడీ మొన్నీమధ్య ప్రిసైడింగ్ అధికారలు సమావేశంలో ప్రకటించారు. మొత్తం వాతావరణాన్ని పరిశీలిస్తే జాతీయ రాజకీయాల్లో సమీకరణలు మారే అవకాశం కనిపిస్తోంది. గతంలో వివిధ సందర్భాల్లో ప్రధాని నరేంద్ర మోదీని పొగుడుతూ వచ్చిన కేసీఆర్‌కు ఇప్పుడు హఠాత్తుగా ప్రధాని పైన, బీజేపీ పైన కోపం తారస్థాయికి చేరడం వెనక బలమైన కారణాలు ఉన్ఆనయి. తెలంగాణ రాష్ట్ర సమితిని ఇంటి పార్టీగా ప్రచారం చేస్తూ, తనకు, తన పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడేవారిని తెలంగాణ ద్రోహులుగా చిత్రీకరిస్తూ వచ్చిన కేసీఆఆర్‌కు దుబ్బాకతో తొలిదెబ్బ తాకింది. అక్కడి నుంచి ఇప్పుడు గ్రేటర్ ఎన్నికల్లో దాని ప్రభావం కనిపించబోతున్నది. దీనికితోడు కెటిఆర్‌కు పగ్గాలు అప్పగించాలన్న ఒత్తిడి కూడా ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ విషయాలను కెసిఆర్ గతకొంత కాలంగా పలురకాలుగా చర్చిస్తున్నారు. మేధావులతో అంతరంగికంగా చర్చిస్తున్నారని సమాచారం. ఇక్కడ సిఎంగా ఉంటూ జాతీయ రాజకీయాల్లో చురుకుగా వ్యవహరించడం కుదరదు. అందుకే కెటిఆర్, కవితలకు బాధ్యతలు అప్పగించి జాతీయ రాజకీయాల్లో సత్తా చాటాలని చూస్తున్నారు. ఇందుకు వాతావరణం కూడా అనుకూలంగా ఉందని భావిస్తున్నారు. వ్యవసాయ బిల్లులతో రైతులు కూడా బిజెపి పట్ల తీవ్రంగా వ్యతిరేకంగా ఉన్నారు. మమతా బెనర్జీతో పాటు శివసేన కూడా ఇప్పుడు బిజెపికి వ్యతిరేకంగా ఉంది. ఇవన్నీ అనుకూలంగా కలసివచ్చే పరిణామాలుగా చూస్తున్నారు. దీనికితోడు దుబ్బాక ఎన్నికలో బీజేపీ అనూహ్యంగా విజయం సాధించడంతో కెసిఆర్ అవమానంగా చూస్తున్నారు. ఈ పరిణామాన్ని ఊహించని కేసీఆర్ ఇప్పుడు బీజేపీపై విరుచుకు పడుతున్నారు. గ్రేటర్ ఎన్నికలలో కూడా బీజేపీ నుంచి సవాల్ ఎదురవుతుండడంతో బీజేపీపై యుద్ధం ప్రకటించారు. దుబ్బాకలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మహామహు లంతా మకాం వేసి చెమటోడ్చినా కనీసం డిపాజిట్ కూడా దక్కలేదు. గ్రేటర్ ఎన్నికల్లో ఆ పార్టీ పరిస్థితి మరింత దిగజారినట్లు వార్తలు వస్తున్నాయి. అదే సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోంది. ఫలితంగా తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. కేసీఆర్ పాలనను, వ్యవహార శైలిని వ్యతిరేకిస్తున్న వారంతా బీజేపీకి జై కొడుతున్నారు. దీనిని అడ్డుకోవా లంటే జాతీయ రాజకీయాలతో బిజెపిని దెబ్బకొట్టాలని కెసిఆర్ చూస్తున్నారు. గ్రేటర్ ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణ రాజకీయ ముఖచిత్రంలో స్పష్టత వస్తుంది. గ్రేటర్‌లో కూడా బీజేపీ మెరుగైన ఫలితాలు సాధిస్తే దాని ప్రభావం మొత్తం రాష్ట్రంపై పడుతుంది. కాంగ్రెస్ పార్టీ మరింత బలహీనపడుతుంది. ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు బీజేపీలో చేరిపోవడం ఖాయం కావచ్చు. అదే సమయంలో తెలంగాణ రాష్ట్ర సమితిలో అసంతృప్తితో ఉన్నవారు కూడా బీజేపీ వైపు అడుగులు వేస్తారు. అధికార బలం, అంగ బలం, అర్థ బలం పుష్కలంగా ఉన్న కేసీఆర్‌లో జాతీయ రాజకీయాల్లో రాణిస్తారని టిఆర్ఎస్ వర్గాలు కూడా మితిమీరిన ఆత్మవిశ్వాసంతో ఉన్నాయి. ప్రస్తుతం జరుగుతున్న గ్రేటర్ ఎన్నికలలో టీఆర్ఎస్‌కు ప్రధాన పోటీదారుగా బీజేపీ ఎదిగింది. దీనికితోడు మంత్రి కేటీఆర్ చెబుతున్న అభివృద్ధి ఫలాలు గ్రేటర్‌లో ఆశలు రేకెత్తిస్తున్నాయి. గ్రేటర్ ఎన్నికల్లో అంతా తానూ కెటిఆర్ నడిపించారు. గత ఎన్నికల్లోనూ ఆయనే ముందుండి విజయాన్ని అందుకున్నారు. ఇప్పటికీ అదే విశ్వాసంతో ఉన్నారు. కెటిఆర్ నాయకత్వానికి ఇప్పటికే ఆమోదం లభించింది. తండ్రి కెసిఆర్ కూడా కుమారుడి నాయకత్వ పటిమపై విశ్వాసంతో ఉన్నారు. ఈ దశలో ఇక జాతీయ రాజకీయాల్లో కీలక భూమిక పోషించాలన్నది కెసిఆర్ వ్యూహంగా కనిపిస్తోంది.

రాజకీయ వ్యూహాలు మార్చడంలో మజ్లిస్ దిట్ట

మరోమారు గ్రేటర్ మేయర్ పీఠంపై కన్నేసిన బ్రదర్స్

కింగ్ మేకర్ స్థానంలోకి వచ్చేలా యత్నాలు

హైదరాబాద్,నవంబర్30(ఆర్ఎన్ఎ): హైదరాబాద్‌లో ఎప్పటికప్పుడు రాజకీయ వ్యూహాలు మారుస్తూ మజ్లిస్ తన పునాదిని పటిష్టం చేసుకుంటోంది. గ్రేటర్‌లో ఎక్కువ సీట్లు సాధించడం ద్వారా బల్దియా పీఠంపై గురి పెట్టింది. బేరమాడడానికి తగిన సీట్లను సంపాదించాలన్న పట్టుదలో పార్టీ నేతలు ప్రచారం నిర్వహిం చారు. అనుకున్న సీట్లలో గెలిచి సత్తా చాటుతామనే అంచనాల్లో ఓవైసీ బ్రదర్స్ ఉన్నారు. పరిస్థితులు అనుకూలిస్తే తన పూర్వ వైభవాన్ని దక్కించుకోవాలనేది ఆ పార్టీ వ్యూహం. గతంలో కౌన్సిల్‌లో కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ స్థానాలు రాకపోవటంతో మజ్లిస్ సాయం తీసుకుంది. దీంతో మేయర్ స్థానాన్ని కాంగ్రెస్‌తో కలసి మజ్లిస్ పంచుకుంది. ఇప్పుడు కూడా అలాంటి చాన్స్ రావాలని కోరుకుంటోంది. టీఆర్ఎస్‌కు తక్కువ సీట్లొస్తే తాను కింగ్‌మేకర్ కావచ్చన్నది ఆ పార్టీ నేతల భావనగా ఉంది. హైదరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే గౌలీపురా, ఘాన్సీబజార్, బేగంబజార్‌లలో గత ఎన్నికల్లో బీజేపీ గెలిచింది. ఈసారి ఆ రెండుచోట్లా పాగా వేయాలని మజ్లిస్ పట్టుదలతో ఉంది. ఈ నేపథ్యంలోనే ఈ ఎన్నికల్లో పోటీ పడే స్థానాల మొదలు ప్రచార పర్వంలోనూ ఎంఐఎం నేతలు వ్యూహాత్మకంగా ప్రచారాన్ని చేపట్టారు. ఈసారి మజ్లిస్ పోటీ చేస్తున్న డివిజన్లు 51 మాత్రమే.. అయినా కనీసం 40 దక్కినా మేయర్ పీఠంపై గురి పెట్టవచ్చని చూస్తోంది. పక్కా ప్రణాళికతో ప్రచారం సాగించిన ఆ పార్టీ.. సదరు డివిజన్లలో గెలుపుపై లెక్కలు వేసుకుంటోంది. ముస్లిం మైనార్టీలకు అనుకూలంగా ఉంటుందన్న ముద్ర ఆ పార్టీపై బలంగా ఉంది. టీఆర్ఎస్‌తో పొత్తు, అవగాహన ఏమాత్రం లేదని ప్రజలకు చెప్పేలా ప్రచారంలో ఎదురుదాడితో పాటు, విమర్శలు చేసింది. తాము తలుచుకుంటే రెండు నెలల్లోనే రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం కూలి పోతుందన్న మాటలు ఆ పార్టీ ఎమ్మెల్యేల నుంచి వినవచ్చాయి. అంతేకాక టీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను అనుభవం లేని వ్యక్తిగా పేర్కొనడం కూడా ఇందులో భాగంగానే చూడాలి. అలాగే బీజేపీ సంధించే విమర్శలను తన అస్త్రాలుగా మలుచుకునే ప్రయత్నం చేసింది. ఇటీవల బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ వాడిన 'పాతబస్తీపై సర్జికల్ స్ట్రయిక్ మాటలను తనకు అనుకూలంగా వినియోగించుకునే ప్రయత్నం చేసింది. అసదుద్దీన్ సహా ఆ పార్టీ ఎమ్మెల్యేలంతా ప్రచారంలో దీన్ని బాగా వాడుకున్నారు. రోహింగ్యాలు ఉంటే ఏం చేస్తున్నారని ఎదురుదాడి చేశారు.

నేరాల చేధనతో నేరస్థుల గుండెల్లో దడపుట్టించాలి

నేరాల చేధనపై అంతగా ఆసక్తి చూపనివారికి స్థానచలనం తప్పదు

కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి

కరీంనగర్ నవంబర్ 30 (నేటినిజం ప్రతినిధి): క్రైంకంట్రోల్‌స్టేషన్(సిసిఎస్)లకు చెందిన అధికారులతోపాటు కమిషనరేట్‌లోని అన్నిస్థాయిలకు చెందిన పోలీసు అధికారులు నేరాల చేధనపై దృష్టి కేంద్రీకరించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి అన్నారు. నేరాల చేధన ద్వారా నేరస్థులు గుండెల్లో దడపుట్టించాలని పిలుపునిచ్చారు.

సోమవారం నాడు కరీంనగర్‌లోని క్రైంకంట్రోల్‌స్టేషన్(సిసిఎస్)ను పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేరాల చేధనకు అన్నిరకాల టెక్నాలజీ అందుబాటులో ఉందని, టెక్నాలజీ సహాయంతో నేరాలను చేధించేందుకు కృషిచేయాలని చెప్పారు. ఇళ్ళల్లో రాత్రి,పగలు జరిగే నేరాలతోపాటు దోపిడి, దొంగతనాలు, మోటార్ వాహనాల దొంగతనాలు చేధనలో చాలా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. క్రైంబృందాల్లో పనిచేసే పోలీసులు ఆసక్తితో పనిచేస్తే సులువుగా ఆయా నేరాలను చేధించవచ్చని చెప్పారు. మహారాష్ట్ర నుండి వచ్చిన గ్యాంగ్ జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల సరిహద్దుల్లో సంచరిస్తూ మోటార్ వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్నట్లు అనుమానాలు తలెత్తుతున్నాయని తెలిపారు. సిసిఎస్ పోలీసులు ఆశించిన స్థాయిలో నేరాలను చేధించలేకపోతున్నారని అసంతృప్తిని వ్యక్తం చేశారు. క్రైంబృందాల్లో పనిచేసే పోలీసులకు అన్నిరకాల అదనపు సౌకర్యాలు కల్పిస్తున్నా, వేగవంతంగా నేరాలను చేధించలేకపోతున్నారని పేర్కొన్నారు. ఈమధ్యనే క్రైంబృందాల్లో ఆసక్తితో పనిచేయని వారిని తొలగించి ఉత్సాహంగా ఉన్న వారికి అవకాశాలను కల్పించడం జరిగిందని తెలిపారు. నేరాల చేధనకు ప్రత్యేక సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చుట్టుపక్క జిల్లాలో ఎలాంటి తరహానేరాలు జరుగుతున్నాయనే విషయంలో ఎప్పటికప్పుడూ తాజా సమాచారం కలిగిఉండాలని చెప్పారు. నేరాల చేధనతో నిందితులు శిక్షింపబడటం ద్వారా పోలీస్‌శాఖ ప్రతిష్ట పెంపొందుతుందని తెలిపారు. ఇతర జిల్లాల నుండి ఇటీవల కరీంనగర్ కమిషనరేట్‌కు బదిలీపై వచ్చిన వారికి క్రైంబృందాల్లో అవకాశం కల్పించేందుకు ఆసక్తిలేని వారిని తొలగించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. టెక్నాలజీ సహాయంతోకూడా నేరాలను చేధించలేకపోవడంతో నిరాశ వ్యక్తం అవుతోందని తెలిపారు. నేరాలను చేధించడం ఒక ఛాలెంజ్‌గా స్వీకరించడంతోపాటు నేరం జరిగిన వెంటనే ఇలాంటి తరహా నేరాలు ఏప్రాంతానికి చెందిన నేరస్థులు పాల్పడిఉంటారో ఒక అంచనాకు రావాలని సూచించారు. ఈ మధ్యకాలంలో జరిగిన రాత్రిపగలు కన్నపునేరాలతోపాటు మోటార్ వాహనాల దొంగతనాలకు పాల్పడిన నిందితులకు పట్టుకోవాలని నిర్దిష్ట గడువులోపు సదరు నేరస్థులను పట్టుకోనట్లయితే ఆయాప్రాంతాలకు చెందిన పోలీసులకు స్థానచలనం తప్పదని హెచ్చరించారు. నేరాల చేధనలో కీలకపాత్ర పోషించే పోలీసులకు శాఖాపరంగా రివార్డులను అందివ్వడంతోపాటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించే వివిధ రకాల పతకాల ఎంపికలో వారికి ప్రాధాన్యత కల్పిస్తూ ప్రతిపాదనలు పంపనున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు శ్రద్ధాసక్తులతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి(పరిపాలన)జి చంద్రమోహన్, ఏసిపిలు పి అశోక్, కె శ్రీనివాస్, ఎస్‌బిఐ ఇంద్రసేనారెడ్డి, ఇన్స్‌పెక్టర్లు విజయ్‌కుమార్, లక్ష్మణ్‌బాబు, విజ్ఞాన్‌రావు, సురేష్, సైబర్ ఫోరెన్సిక్‌ల్యాబ్ ఆర్ఐ మురళీ, ఎస్ఐ అశోక్‌రెడ్డిలతోపాటు పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

హెచ్ఐవి-ఏయిడ్స్ ప్రాణాంతకం - నివారణే ఏకైక మార్గం

(01 డిసెంబర్ "ప్రపంచ ఏయిడ్స్ దినం" సందర్భంగా)

కరోనా విశ్వమహమ్మారి విజృంభనతో స్తంభించిన మానవాళి మరో నివురు కప్పిన నిప్పు లాంటి ప్రాణాంతక హెచ్ఐవి/ఏయిడ్స్ అంటువ్యాధిని తాత్కాలికంగా మరిచి పోయింది. హెఐవి1 మరియు హెచ్ఐవి2 వైరస్‌లు జంతువుల నుండి మనుషులకు సంక్రమించాయి. 5 జూన్ 1981న తొలిసారి అమెరికాలో ఐదు హెచ్ఐవి/ఏయిడ్స్ కేసుల గుర్తించారు. ఇండియాలో తొలి హెచ్ఐవి/ఏయిడ్స్ కేసుగా 1986లో చెన్నైలో మహిళా సెక్స్ వర్కర్‌ను గుర్తించారు. గత మూడు దశాబ్దాలకు పైగా ప్రపంచవ్యాప్తంగా వ్యాపించిన హుమన్ ఇమ్యూనో-డెఫిషియెన్సీ వైరస్, హెచ్ఐవి సోకిన కారణంగా ఏయిడ్స్ వ్యాధితో 37.9 మిలియన్లు బాధపడడం మరియు 40 మిలియన్ల ప్రజలు మరణించడం ఇప్పటి వరకు జరుగుతున్నది. ప్రతి యేటా ఏయిడ్స్ వ్యాధితో 2 మిలియన్ల ప్రజలు, అందులో 2.5 లక్షల పిల్లలు ప్రాణాలు కోల్పోవడం జరుగుతోంది. 2017 చివరలో ఇండియాలో 21.4 లక్షల హెచ్ఐవి/ఏయిడ్స్ సోకిన వారు ఉన్నారని అంచనా వేశారు. వైరస్ సోకిన వ్యక్తుల్లో 79 శాతం నిర్ధారణ చేయబడి, 62 శాతం ఆంటీ-రెట్రో వైరల్ థెరపీ తీసుకున్నారు. నేటికీ ఎలాంటి మందు, చికిత్స మరియు వ్యాక్సీన్ కూడా అందుబాటులో లేని కారణంగా సంపూర్ణ అవగాహన, జీవనశైలిలో మార్పులు, నిశ్శబ్దాన్ని వీడి సామాన్యుల నడుమ విస్తృత చర్చలు మరియు ముందు జాగ్రత్తలు తీసుకోవడం మాత్రమే మన ముందున్న ఏకైక మార్గంగా కనిపిస్తున్నది. హెచ్ఐవి వైరస్ సోకిన వ్యక్తి రక్తం మరియు శరీర ద్రవాల్లో వైరస్ మనగలుగుతుంది. హెచ్ఐవి వైరస్ కారణంగా సంక్రమించే అర్జిత వ్యాధినిరోధకతలోపంతో కలిగే బహువ్యాధి లక్షణాన్ని "ఏయిడ్స్ (అక్వైర్డ్ ఇమ్యూనో డెఫిసియన్సీ సిండ్రోమ్) వ్యాధి" అంటారు. భయంకరమైన ప్రాణాంతక హెచ్ఐవి/ఏయిడ్స్ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రతియేటా 01 డిసెంబర్ రోజున 1988 నుంచి విశ్వవ్యాప్తంగా 'ప్రపంచ ఏయిడ్స్ దినం' నిర్వహిస్తున్నాం. ఎరుపు రంగు రిబ్బన్‌ను సూచికగా హెచ్ఐవి/ఏయిడ్స్ వ్యాధిగ్రస్తులకు సంఘీభావం తెలుపడం, రక్తం, వ్యాధి పట్ల హెచ్చరిక, సోకిన వారి పట్ల ప్రేమ, సహనం ప్రకటించుట జరుగుతోంది. ప్రపంచ ఏయిడ్స్ దినం-2020 సందర్భంగా 'ఎండింగ్ ది హెచ్ఐవి/ఏయిడ్స్ ఎపిడెమిక్: రెసిలియన్స్ అండ్ ఇంపాక్ట్' అనే నినాదాన్ని తీసుకున్నారు. లాలాజలం, చెమట మరియు మూత్రంలో అత్యల్ప పరిమాణంలో హెచ్ఐవి వైరస్ ఉన్నందున వీటి ద్వారా ఇతరులకు వ్యాపించే అవకాశం ఉండదు. విశ్వ సంఘీభావం, బాధ్యతలను పంచుకోవడమనే లక్ష్యంతో ఏయిడ్స్ వ్యాధిని నివారించవచ్చని అందరూ నమ్మాలి.

హెచ్ఐవి వైరస్ సోకిన వ్యక్తి రక్తం ఆరోగ్యవంతుడి రక్తంతో కలిసే అవకాశం ఉన్న శుద్ధి చేయని సూదులతో పచ్చబొట్టు, బ్లేడ్, రక్త మార్పిడి, అపరిశుభ్ర సిరంజ్ మరియు సూదుల ద్వారా వైరస్ సంక్రమించవచ్చు. అసురక్షిత లైంగిక సంబంధాలే ప్రధాన వైరస్ వ్యాప్తి కారణాలుగా పని చేస్తున్నాయి. హెచ్ఐవి సోకిన మహిళ బిడ్డకు జన్మనిచ్చినపుడు, శరీర ద్రవాలు కలిసినపుడు, ప్రసూతి సమయంలో మరియు రొమ్ము పాలు పట్టినపుడు శిశువుకు హెచ్ఐవి సోకవచ్చు. ఇండియాలో అసురక్షిత లైంగిక సంబంధాలతో 85.6 శాతం, తల్లి నుండి శిశువుకు 5.9 శాతం, స్వలింగ సంపర్కంతో 1.4 శాతం, రక్తమార్పిడితో 1.1 శాతం, అపరిశుభ్ర సూదులతో 1.3 శాతం మందికి హెచ్ఐవి వైరస్ సోకుతోందని తెలుస్తున్నది. హెచ్ఐవి సోకిన తరువాత వ్యక్తిలో ఎలాంటి రోగ లక్షణాలు కనిపించక పోవచ్చు లేదా మరి కొన్ని సమయాల్లో జ్వరం, డయేరియా, కీళ్ళ నోప్పులు, గొంతు మరియు ఒంటి నోప్పులు, బరువు తగ్గడం, టి-లింఫోసైట్స్ ప్రభావితం కావడం మరియు శోషరస గ్రంథుల వాపు లాంటి రోగ లక్షణాలు రావచ్చు. హెచ్ఐవి సోకిన వ్యక్తిలో రోగనిరోధక శక్తి బలహీనపడుతూ రక్తంలో సిడి4 కణాల సంఖ్య తగ్గుతుంది. ఈ స్థితిలో ఏయిడ్స్ రోగికి టిబి, న్యుమేనియా లాంటి బహువ్యాధి లక్షణాలు కలుగవచ్చు. హెచ్ఐవి/ఏయిడ్స్ వ్యాధికి ఎలాంటి సరైన ఔషధ చికిత్స లేదు, కాని ఆంటీ-రెట్రో వైరల్ థెరపీ (ఏఆర్‌టి) చికిత్స ద్వారా వైరస్ పునరుత్పత్తి రేటును (రిప్లికేట్) తగ్గించుట జరుగుతుంది. హెచ్ఐవి/ఏయిడ్స్ నివారణకు అవగాహన కల్పించడం, డిస్పోసబుల్ సూదులు మరియు బ్లేడులు వాడడం, సురక్షిత (కండోమ్‌లు వాడడం) లైంగిక సంబంధాలు, వేశ్యలు మరియు అపరిచితులతో లైంగిక సంబంధాలు పెట్టుకోకపోవడం, హెచ్ఐవి పాజిటివ్ గర్భిణి మహిళకు ప్రసూతి వరకు తగు వైద్య సూచనలు అందించడం, పరీక్షించిన తరువాతనే రక్తమార్పిడి చేయించుకోవడం లాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. హెచ్ఐవి సోకిన వ్యక్తి జీవనశైలి మార్పులతో కనీసం 10 సంవత్సరాలకు పైగా ఆరోగ్యంగా బతకవచ్చు. హెచ్ఐవి/ఏయిడ్స్ నిర్ధారణ పరీక్షల్లో రాపిడ్, ఎలీసా, పిసిఆర్ లాంటి ఆంటీబాడీ మరియు ఆంటిజెన్ పరీక్షలు నిర్వహిస్తారు. ప్రాథమిక హెచ్ఐవి దశలో రోగలక్షణాలు కనిపించవు. తరువాత స్టేజ్1 నుండి స్టేజ్4 వరకు రోగం ముదిరి ప్రాణం కూడా పోతుంది. చికిత్స మరియు టీకాలు అందుబాటులో లేని హెచ్ఐవి/ఏయిడ్స్ వ్యాధికి నివారణ ఒక్కటే ఏకైక మార్గమని,

సీతారాముల జీవితాలే మనకు ఆదర్శమని భావించి, సంపూర్ణ అవగాహన కలిగి, తగు జాగ్రత్తలతో ఆరోగ్యకర జీవితాన్ని ఆస్వాదిద్దాం. హెచ్ఐవి దరికి రాకుండా అడ్డుకుందాం. చికిత్స కన్న నివారణే మిన్న అని నమ్ముదాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

రోడ్లు, డ్రైనేజీ సమస్యలపైనే ప్రధానంగా చర్చ

ఓటర్లను ప్రభావితం చేసే అవకాశాలు ఎక్కువ

నగరం దాటిన ఓటర్లను రప్పించే పనిలో అభ్యర్థులు

హైదరాబాద్,నవంబర్30(ఆర్ఎన్ఎ): గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలకు అంతా సిద్ధమైన వేళ ప్రజలు దేనికి స్పందిస్తారన్నది ఆసక్తిగా మారింది. ప్రధానంగా గుంతల రోడ్లు, ట్రాఫిక్ చిక్కులు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థం కావడంపై ప్రజలు ప్రభావితం అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ సమస్యలపై ప్రదానంగా చర్చ సాగుతోంది. మామూలు రోజుల్లో అందంగా కనిపించే సిటీ వర్షాలొస్తే భయపెడుతుంది. పలు కాలనీల్లో కుక్కల బెడద కూడా చాలా ఎక్కువ. ఎన్నిసార్లు బల్దియా అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. వీటికి తోడు కోతులు కూడా ఇళ్లలోక్ఇ చేరి ప్రజలను బయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. డ్రైనేజీ వల్ల సమస్యల చెప్పినా నాయకులు పట్టించి చూసింది లేదు. స్థానిక కార్పొరేటర్, ఎమ్మెల్యే ఎవరూ రారు, పట్టించుకోరు. సిటీలో ఉంటున్న వారిలో వివిధ రాష్ట్రాలకు చెందిన వారు కూడా ఎక్కువే. వివిధ ఉద్యోగాలు, వృత్తుల కోసం ఇక్కడే స్థిరపడ్డారు. ఎన్నో ఏళ్ల క్రితం ఇక్కడకు వచ్చారు. ఓటర్, ఆధార్ అన్ని ఉండి హైదరాబాదీలు అయిపోయారు. పవీరంతా కరోనా టైంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నామని చెప్పారు. ఇకపోతే ప్రజలు చాలాచోట్ల ప్రధానంగా ఇరుకు రోడ్లు, గుంతలు, మ్యాన్ హోల్స్ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎక్కడ మ్యాన్ హోల్ ఉందో, గుంత ఉందో తెలియక వానాకాలంలో సమస్యలు వస్తున్నాయని చెబుతున్నారు. ఇక వర్షాలప్పుడే కాకుండా మామూలు రోజుల్లో కూడా డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉంటుందన్నారు. ట్రాఫిక్, పొల్యూషన్,గుంతల రోడ్లు ఇవే ప్రధాన సమస్యలుగా పలుప్రాంతాల ప్రజలు ప్రస్తావిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఈ సమస్యు ప్రధానంగా ప్రబావితం చూసే అంశాలుగా చూడవచ్చు. ఇక గ్రేటర్ ఎన్నికల ఘట్టం తుదిదశకు చేరుకున్న దశలో సెలవుల కారనంగా కొందు నగరం దాటితే..నగరం విడిచి వెళ్లిన కొందరు హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. కరోనా ప్రభావంతో ఊరెళ్లిన కొందరు నగర ఓటర్లు అక్కడే ఉండిపోయారు. వరుస సెలవులు, శుభకార్యాల నేపథ్యంలో మరికొందరు ఊరిబాట పట్టారు. వీరందరినీ తిరిగి రప్పించేందుకు అభ్యర్థులు నానా పాట్లు పడుతున్నారు. ఇందుకోసం ఊరెళ్లిన నగర ఓటర్లను రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. పనులు, శుభకార్యాల నిమిత్తం సొంతూళ్లు, ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఓటర్లను పోలింగ్ రోజు వచ్చి ఓటు వేయాలని రావాలని అభ్యర్థులు ప్రాథేయపడుతున్నారు. రవాణా చార్జీలకు డబ్బులు కూడా చెల్లిస్తున్నారు. పార్టీల నడుమ పోటీ తీవ్రంగా ఉండడంతో ప్రతి ఓటును విలువైనదిగా చూస్తున్నారు. ఇలా చాలా డివిజన్లలో ఇలాంటి పరిస్థితే నెలకొంది.

బిజెపి నగర నేతలకు ప్రతిష్టాత్మకం కానున్న ఎన్నికలు

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి,ఎమ్మెల్యే రాజాసింగ్‌లకు పరీక్ష

హైదరాబాద్,నవంబర్30(ఆర్ఎన్ఎ): గ్రేటర్ ఎన్నికలు బీజేపీ నగర నేతలకు సవాల్‌గా మారాయి. నగరంలో ఓ ఎంపి, ఓ ఎమ్మెల్యే మాత్రమే బిజెపికి ఉన్నారు. వారిలో ఒకరు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మరొకరు గోషా మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ . వీరిద్దరికీ ఈ ఎన్నికలు ప్రతిష్ట కానున్నాయి. అయితే బిజెపి తరఫున అగ్రనాయకులంతా వచ్చి ప్రచారం చేపట్టారు. వీరికితోడు ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్, ఎమ్మెల్సీ ఎన్. రాంచందర్‌రావులకు కూడా కార్పొరేషన్ ఎన్నికలు కీలకంగా మారాయి. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి 2019లో సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి గెలిచారు. దీంతో తన నియోజకవర్గంలో అత్యధిక సీట్లు గెలిపించి పట్టు నిలుపుకోవాలని ఆయన పట్టుదలగా కృషి చేస్తున్నారు

గ్రేటర్ నేతలకు కంటిమీద కునుకు కరువు

డివిజన్లలో పర్యటిస్తూ నేరుగా ప్రజలతో మంతనాలు
ఓట్లు రాబట్టే క్రమంలో ఓటర్లకు గాలం

హైదరాబాద్,నవంబర్30(ఆర్ఎన్ఎ): గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో పట్టుకోసం టిఆర్ఎస్ నగర నేతలతో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలు బాగా కష్టపడ్డారు. ఈ ఎన్నికల్లో డివిజన్ల వారీగా మంత్రులకు, ఎమ్మెల్యేలకు బాధ్యతలు అప్పగించడంతో వారికి ఇవి సవాల్‌గా మారాయి. ఈ ఎన్నికలు భవిష్యత్ రాజకీయాలపై ప్రభావం చూపే అవకాశం ఉండడంతో అన్ని ప్రధాన పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. బిజెపి కూడా తమ పార్టీకి చెందిన నేతలకు బాధ్యతలు అప్పగించింది. దీంతో అధికార పార్టీ నేతలు ఆదివారం సాయంత్రం ప్రచారం ముగిసిన వెంటనే నేరుగా రంగంఓలకి దిగారు. ఆది,సోమవారాల్లో నేరుగా ప్రజలను కలిసిలి ఓటేసుకునేలా ప్రమాణాలు చేయించారు. తాయిలాలు చూపారు. పలుచోట్ల పంపకాలు చేపట్టారు. కులపెద్దలను, స్థానిక ఛోటామోటా లీడర్లను చేరదీసి ఓటు వేయించే బాధ్యతలను అప్పగించడం విశేషం. ముఖ్యంగా అధికార పార్టీ నేతలకు సవాల్‌గా మారాయి. గత గ్రేటర్ ఎన్నికల్లో శివార్లలో దాదాపు క్లీన్ స్వీప్ చేసిన టీఆర్ఎస్‌కు శివార్లలో కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. అనేక చోట్ల బీజేపీ చాపకింద నీరులా విస్తరిస్తూ కారుకు సవాళ్లు విసురుతోంది. ఈ నేపథ్యంలో మంత్రులు తలసాని, మల్లారెడ్డి, డిప్యూటి స్పీకర్ పద్మారావు, సబితారెడ్డి లతో పాటు శివారు ప్రాంతాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు గ్రేటర్ ఎన్నికలు సవాల్‌గా మారాయి. వీరు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతాల్లో ప్రతికూల ఫలితాలు వస్తే ఇటు టీఆర్ఎస్ పార్టీతోపాటు వ్యక్తిగతంగా కూడా భారీ మూల్యాన్ని చెల్లించు కోవాల్సి వస్తుంది. అసెంబ్లీ ఎన్నికల నాటితో పోలిస్తే పార్లమెంట్ ఎన్నికల్లో టీఆర్ఎస్ భారీగా ఓట్లు కోల్పోయింది. శివారు ప్రాంతాల్లో ఉన్న మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో టీఆర్ఎస్ ఓటమి పాలైంది. చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో స్వల్ప మెజార్టీతో బయటపడింది. అయితే, గ్రేటర్ ఎన్నికల్లో పరిస్థితి తమకు అనుకూలంగా ఉంటుందని భావిస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ ఎదుర్కొన్న టీఆర్ఎస్ గ్రేటర్ ఎన్నికల్లో అనూహ్యంగా బీజేపీతో సవాల్ ఎదుర్కొంటోంది. అందుకే మంత్రి తలసాని ప్రధానంగా ఇక్కడ ఓట్లను లాగే పనిలో పడ్డారు. మతం÷-రి మల్లారెడ్డి, సబిత కూడా ఇదే క్రమంలో శ్రమిస్తున్నారు.

గ్రేటర్ పరిధి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 64 డివిజన్లు ఉన్నాయి. ఇందులో 62 డివిజన్లలో టీఆర్ఎస్ గత ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేసింది. కాంగ్రెస్, బీజేపీలకు చెరొకటి వచ్చాయి. ఈ స్థానాలను గణనీయంగా పెంచుకునేందుకు బీజేపీ, కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నాయి. గత ఎన్నికల్లో ఒక్క ఆర్కేపురం డివిజన్‌లో విజయం సాధించిన బీజేపీ ఇప్పుడు శివార్లలో సగం స్థానాలకుపైగా గురిపెట్టింది. అనేక చోట్ల అధికార పార్టీతో నువ్వా.. నేనా అన్నట్లుగా పోటీపడింది. కాంగ్రెస్ గత ఎన్నికల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలో నాచారం డివిజన్‌లో మాత్రమే విజయం సాధించగా ఈసారి రెండు డిజిట్లు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో ఎక్కువ దృష్టిసారించింది. ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీ రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌కు అన్నీ తానై వ్యవహరిస్తున్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో గణనీయం గా ఓటు బ్యాంకు సాధించిన కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో పరపతి కాపాడుకునే యత్నం చేస్తోంది. రేవంత్‌రెడ్డికి కూడా ఈ ఎన్నికలు సవాల్‌గా మారాయి. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంట్ పరిధిలో ఓటు బ్యాంకు కాపాడుకునేందుకు శ్రమిస్తున్నారు. ఇక గత ఎన్నికల్లో కూకట్‌పల్లి డివిజన్‌లో మాత్రమే విజయం సాధించిన టీడీపీ ఈసారి ఈ సంఖ్యను పెంచుకునే యత్నం చేస్తోంది. మొత్తంగా నేతలు ఇప్పుడు వివిధ డివిజన్లలో పాదయాత్రలతో ముఖ్యనేతలను కలుస్తూ ఓట్లను రాబట్టే పనిలో పడ్డారు.

పులిదాడితో భయాందోళనలో ప్రజలు

గతంలో విఘ్నేష్..ఇప్పుడు నిర్మలపై దాడి
పొలం పనులకు వెళ్లాలంటేనే భయపడుతున్న ప్రజలు
పులిని బంధించి తమను కాపాడాలని వేడుకోలు

కొమ్రంభీం,నవంబర్30(ఆర్ఎన్ఎ): జిల్లాలో మరోమారు తాజాగా పులిదాడితో జిల్లాలోని పెంచికల్ పేట మండలం కొండపల్లి పరిసర గ్రామాల్లో ఆందోళన నెలకొంది. ఆదివారం పులి దాడిలో వ్యవసాయ కూలీ నిర్మల మృతి చెందింది. కేవలం రోజుల వ్యవధిలో పులి దాడి చేయడంతో అంతా భయం చెందుతున్నారు. గతంలో విఘ్ఏష్ అనే యువకుడిని కూడా ఇదే విధంగా దాడిచేసి మతమార్చింది. ఆదివారం రాత్రి మృతదేహాన్ని తీసుకెళుతుండగా అంబులెన్స్‌కు పులి ఎదురైంది. దీంతో పులి అలజడితో పొలాలకు వెళ్లేందుకు రైతులు జంకుతున్నారు. పులిని బంధించి ప్రాణాలు కాపాడాలని గ్రామస్తుల వేడుకుంటున్నారు. మరోవైపు పులి దాడిలో మృతి చెందిన నిర్మల కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థికసాయంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వనున్నట్లు అధికారులు ప్రకటించారు. అలాగే పులిదాడి చేసిన ప్రాంతంలో కెమెరాలతో పాటు బోనుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. పత్తి ఏరుతున్న సమయంలో బాలికపై పులి పంజా విసిరింది. తల్లి, సోదరుడు, ఏడుగురు కూలీల క్లళెదుటే బాలికను నోట కరచుకుని ఈడ్చుకెళ్లింది. మిగతావారు దాన్ని వెంబడిస్తూ గట్టిగా కేకలు వేయడంతో వదిలేసి పోయింది. అప్పటికే ఆ బాలిక ప్రాణాలు కోల్పోగా మృతదేహాన్ని కూలీలు వెనక్కి తీసుకొస్తున్న క్రమంలో పులి మళ్లీ వారివైపు రావడంతో కర్రలతో బెదరగొట్టగా ఎట్టకేలకు అడవిలోకి పారిపోయింది. ఈ భయానక ఘటన కుమురంభీం జిల్లా పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి శివారులో ఆదివారం జరిగింది. రైతు అన్నెం సత్తెయ్య చేనుకు నిర్మల(16), ఆమె సోదరుడు రాజేష్, తల్లి లక్ష్మక్క, మరో ఏడుగురు కూలీలు ఆదివారం ఉదయం పత్తి ఏరేందుకు వెళ్లారు. మధ్యాహ్న సమయంలో కూలీలు, సోదరుడు, తల్లి చేనుకు ఒకవైపు భోజనం చేస్తున్నారు. నిర్మల తన స్నేహితురాలితో కలసి మరోవైపు పత్తి ఏరుతోంది. ఈ క్రమంలో హఠాత్తుగా నిర్మలపై దాడిచేసిన పులి ఆమెను నోట కరచుకుని పోయింది. నిర్మల అరుపులతో ఉలిక్కిపడిన అక్కడున్నవారంతా దాన్ని వెంబడిస్తూ కేకలు వేయడంతో బాధితురాలిని కొద్దిదూరంలో వదిలి వెళ్లిపోయింది. నడుం, మెడపై తీవ్రగాయాలు కావడంతో ఆ బాలిక ఘటనాస్థలిలోనే చనిపోయింది. సంఘటన స్థలాన్ని సందర్శించిన డీఎఫ్‌వో శాంతారాం ఫోన్‌లో ఉన్నతాధికారులతో మాట్లాడి బాధితురాలి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, రూ.5లక్షల పరిహారం ఇస్తామని ప్రకటించారు. ఈ ప్రాంతంలో రెండు బోన్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దహెగాం మండలం దిగిడ గ్రామానికి చెందిన విఘ్నేష్(19)ను పులి నవంబర్ 11న గ్రామ సమీ పంలోనే వాగు పక్కన హతమార్చింది. 18 రోజుల అనంతరం మళ్లీ కొండపల్లిలో నిర్మలను పొట్టనపెట్టుకుంది. రెండు రోజుల కిందట పెంచికల్‌పేట్ మండలం ఆగర్‌గూడ పెద్దవాగు వద్ద పులి గ్రామస్థులకు కనిపించింది. ఈ మూడు ప్రాంతా లు అయిదు నుంచి 15 కి.మీ. పరిధిలోనే ఉంటాయి. ఈ నేపథ్యంలో విఘ్నేష్, నిర్మలలను హతమార్చిన పులి ఒక్కటేనని స్థానికులు అనుమాని స్తున్నారు. అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉండే గ్రామాల ప్రజ లు బయటకు రావడానికి వణికిపోతున్నారు. ఒక్కసారి మనిషి రక్తం రుచి మరిగిన పులి దాని కోసమే చూస్తుందని, జంతువులను వేటాడదని అటవీ అధికారులే చెబుతున్న క్రమంలో.. ఆ పులిని బంధించేందుకు తక్షణం పటిష్ఠ చర్యలు చేపట్టాలని, తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని వారు వేడుకుంటున్నారు.

నగర ఓటర్లకు బాహాటంగా డబ్బుల పంపిణీ

అధికార పార్టీ నేతల తీరుపై బిజెపి ఆగ్రహం
ఎన్నికల కార్యాలయం ముందు నేతల ఆందోళన
రంగంలోకి దిగి నేతలను అరెస్ట్ చేసిన పోలీసులు

హైదరాబాద్,నవంబర్30(ఆర్ఎన్ఎ): గ్రేటర్ ఎన్నికల్లో ప్రచారం ముగియడంతో నేతలు ప్రలోభ పర్వానికి తెరతీసారు. నగరంలో అధికార టిఆర్ఎస్ పార్టీ నేతలు డబ్బులు పంచుతున్నారంటూ బిజెపి ఆందోళనకు దిగింది. వారిపై చర్యలు తీసుకోవాలంటూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం ఎదుట బీజేపీ నేతలు ధర్నా చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ రామచంద్రా రావు, సీనియర్ నేత ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు. టీఆర్ఎస్ నేతలు డబ్బులు పంచుతున్నా.. పోలీసులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రేటర్ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. టీఆర్ఎన్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం, సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో పోలీసులు బీజేపీ నేతలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ టీఆర్ఎస్ నేతలు బహిరంగంగా డబ్బులు పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. టీఆర్ఎస్ నేతలు డబ్బులు పంచుతుంటే అడ్డుకున్న బీజేపీ కార్యకర్తలపైనే లాఠీచార్జ్ చేస్తున్నారన్నారు. పోలీసులు టీఆర్ఎస్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. డబ్బులు పంచుతున్నవారిపై పోలీసులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఓటు కోసం రూ.500 తీసుకుంటే.. ఐదేళ్లు గులాంగిరి చేయాలని రాజాసింగ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే బిజెపి ఆరోపణలను టిఆర్ఎస్ తిప్పికొట్టింది. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ నిన్నటిదాకా విద్వేశాలను రెచ్చగొడుతూ, ఒక వర్గంవారి ఓట్లను రాబట్టడమే లక్ష్యంగా ప్రచారం నిర్వహించిందని మండిపడింది. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తూ, జాతీయ నేతలను హైదరాబాద్ గల్లీల్లో తిప్పితూ ఓటర్లను తమవైపు ఆకర్షించడానికి ప్రయత్నించారని ఆరోపించారు. ప్రచారపర్వం ముగియడంతో ఓటర్లకు డబ్బులు పంచుతూ ఆ పార్టీ నేతలు అడ్డంగా దొరికిపోయింది వారేనని అన్నారు. తాజాగా ఓటర్ల దృష్టిని తమవైపు తిప్పుకోవడానికి కమలం పార్టీ కొత్త నాటకాలకు తెరతీసిందన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఏకపక్షంగా వ్యహరిస్తున్నదని, ప్రభుత్వానికి అనుకూలంగా పనుచేస్తున్నదని ఆరోపిస్తూ ఆ పార్టీ నేతలు ఎస్ఈసీ కార్యాలయం ఎదుట హంగామా సృష్టించడం దారుణమన్నారు.

మేడ్చెల్ జిల్లాలో దారుణ ఘటన

బెట్టింగ్‌ల కోసం ఉన్న డబ్బును ఊడ్చేశాడు
తల్లీ,చెల్లికి విషమిచ్చి చంపేసిన దుర్మార్గుడు

మేడ్చల్,నవంబర్30(ఆర్ఎన్ఎ): ఐపీఎల్ బెట్టింగ్‌లకు, జల్సాలకు బానిసైన యువకుడు తల్లికి, సోదరికి విషమిచ్చి హతమార్చిన సంఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రావలకోల్ గ్రామానికి చెందిన సాయినాథ్‌రెడ్డి తండ్రి ప్రభాకర్ రెడ్డి ఇటీవల అకాల మరణ చెందడంతో అతడి పేరిట ఉన్న ఇన్సూరెన్స్ 20 లక్షలు నగదు అందింది. ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న సాయినాథ్ రెడ్డి దురలవాట్లకు బానిసయ్యాడు. జులాయిగా తిరుగుతూ మొత్తం డబ్బులను ఖర్చు చేశాడు. ఈ విషయంపై తల్లి, చెల్లిలు ఎక్కడ నిలదీస్తారోనని భయపడిన అతను ఈ నెల 23న ఉదయం అన్నం వండి అందులో విషం కలిపి తల్లి సునీతా రెడ్డి (42), సోదరి అనూష (20)లకు పెట్టాడు. పథకం ప్రకారం ముందే సిద్ధం చేసుకున్న ఆహారాన్ని తీసుకుని ఆఫీసుకు వెళ్లాడు. మధ్యాహ్నం అన్నం తిన్న సునీత, అనూష అస్వస్థతకు గురయ్యారు. తల్లి సునీత కుమారుడికి ఫోన్ చేసి ఆ తిన్నం తినవద్దని చెప్పింది. 23వ తేదీ సాయంత్రం ఇంటికి తిరిగివచ్చిన సాయినాథ్ రెడ్డి అపస్మారక స్థితిలో ఉన్న తల్లి, చెల్లిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సునీత 27న మృతిచెందగా.. అనుష 28న కన్నుమూసింది. ఈ ఘటనపై తమకు ఫిర్యాదు అందిందని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానికి సీఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. నిందితుడు సాయిని అరెస్ట్ చేసిన పోలీసులు పోలీస్ కస్టడీకి తరలించి విచారిస్తున్నారు.

రజనీకాంత్ పార్టీపై తొలగని అనిశ్చితి
అభిమానులతో సమవేశంలో స్పష్టత ఇవ్వని తలైవా
మరోమారు నిరాశలో అభిమానులు

చెన్నై,నవంబర్30(ఆర్ఎన్ఎ): తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ రాజకీయ ప్రవేశంపై సందిగ్ధత ఇంకా తొలగలేదు. 'మక్కళ్ మంద్రం' జిల్లా కార్యదర్శులతో రజనీకాంత్ సోమవారం భేటీ అయ్యారు. దీంతో రాజకీయ ప్రవేశంపై కీలక ప్రకటన ఉండొచ్చని అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూశారు. అయితే వారికి మళ్లీ నిరాశే ఎదురైంది. కాగా.. రాజకీయ ప్రవేశంపై వీలైనంత త్వరగా తన నిర్ణయాన్ని వెల్లడిస్తానని సమావేశం అనంతరం రజనీ ప్రకటించారు. స్థానిక రాఘవేంద్ర కల్యాణ మండపంలో ఈ భేటీ జరిగింది. జిల్లా కార్యదర్శులతో కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన రజనీ సమావేశం తర్వాత మీడియాతో మాట్లాడారు. 'మక్కళ్ మంద్రం కార్యదర్శులు, నిర్వాహకులు వారి తరపు నుంచి లోటుపాట్లు నాకు తెలిపారు. నా అభిప్రాయాలను కూడా వారితో పంచుకున్నాను. రాజకీయ ప్రవేశంపై ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా నా నిర్ణయాన్ని ప్రకటిస్తా' అని రజనీ వెల్లడించారు. కాగా.. రజనీకాంత్ జనవరిలో పార్టీని ప్రకటించే అవకాశాలున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీనిపై జిల్లా కార్యదర్శుల అభిప్రాయాన్ని కోరినట్లు సమాచారాం. మరోవైపు రజనీ పార్టీని స్థాపించిన తర్వాత భాజపాతో పొత్తు పెట్టుకునే అవకాశాలున్నట్లు గత కొన్ని రోజులుగా ప్రచారం సాగుతోంది. అయితే దీన్ని మక్కళ్ మంద్రం తీవ్రంగా వ్యతిరేకించినట్లు తెలుస్తోంది. 2021 కల్లా తన రాజకీయ పార్టీని ప్రకటించబోతున్నారని ఆయన ఆంతరంగికులు పేర్కొన్నారు. తమ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా రజనీకాంతే ముందుకు రాబోతున్నారని పేర్కొన్నారు. తన అభిమాన సంఘాల నుంచి అభిప్రాయాలను తీసుకున్న తర్వాతే రజనీకాంత్ ఈ అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. జనవరిలో పార్టీ ప్రారంభిస్తే మీరు రెడీగా ఉన్నారా? కొన్ని జిల్లాల అధ్యక్షుల పనితీరు ఏమాత్రం బాగోలేదు. మీరు కష్టపడితేనే మనం తరువాతి మెట్టు ఎక్కగలం. అని రజనీకాంత్ వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. అయితే బీజేపీతో పొత్తు ఉండాలా? వద్దా? అన్న విషయంలో మాత్రం సూపర్ స్టార్ ఓ నిర్ణయానికి ఇంకా రాలేదని సమాచారం. ఈ సమావేశంలోనే బీజేపీతో పొత్తు వద్దని ఆయన అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలు కూడా చేశారు.

ఐదురోజులపాటు ఎపి అసెంబ్లీ సమావేశాలు
బీఏసీ సమావేశంలో స్పీకర్ నిర్ణయం
వివిధ అంశాలపై చర్చకు ప్రభుత్వం సిద్ధం

అమరావతి,నవంబర్30(ఆర్ఎన్ఎ): ఏపీ శీతాకాల అసెంబ్లీ సమావేశాలు ఐదురోజులు జరుగనున్నాయి. స్పీకర్ తమ్మినేని సీతారాం అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నారు. ఐదు రోజుల పాటు ఈ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. సభను కనీసం పది రోజులైనా నిర్వహించాలని ప్రధాన ప్రతిపక్షం టీడీపీ కోరింది. అయితే కరోనా నేపథ్యంలో సభను ఐదు రోజులు నిర్వహించనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ప్రతిపక్షాలు లేవనెత్తే అన్ని అంశాలకు ప్రభుత్వం సమాధానం చెబుతుందని స్పష్టం చేసింది. దీంతో డిసెంబర్ 4 వరకు అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో 19 బిల్లులను ప్రవేశపెట్టాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. మరోవైపు21 ఎజెండా అంశాలను అధికార వైసీపీ ప్రతిపాదించింది. పోలవరం ప్రాజెక్ట్ పురోగతి, గత ప్రభుత్వ తప్పిదాలు, ఇళ్లపట్టాల పంపిణీ- ప్రతిపక్షాల కుట్ర, టిడ్కో గృహాలు-వాస్తవాలు, రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీ కరణ- ప్రతిపక్షాల కుట్ర,

వెనుకబడిన వర్గాల సంక్షేమం, కార్పొరేషన్లు ఏర్పాటు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమం, కరోనా నియంత్రణ- ప్రభుత్వ చర్యలుచ వైద్య, ఆరోగ్య రంగం- ఆరోగ్యశ్రీ, వ్యవసాయం ఇన్‌పుట్‌సబ్సిడీ, ఆర్‌బీకేలు, సున్నావడ్డీ రుణాలు, మద్దతు ధర, వైఎస్ఆర్ జలసిరి, గ్రామసచివాలయ, మైరుగైన పనితీరు వంటి అంశాలు వైసీపీ ప్రతిపాదించిన వాటిలో ఉన్నాయి. వీటితో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తీరు, మహిళా సాధికారికత, వైఎస్ఆర్ చేయూత, ఆసరా, సున్నావడ్డీ, మద్యం నియంత్రణ, ప్రభుత్వ సంస్కరణలు, సాగునీటి ప్రాజెక్టులు, రివర్స్ టెండరింగ్, అవినీతి నిర్మూలన, పారదర్శక పాలన, పారిశ్రామికాభివృద్ధి, ప్రభుత్వ చర్యలు, 9 గంటల ఉచిత విద్యుత్, ప్రభుత్వ సంస్కరణలు, నూతన ఇసుక విధానం వంటి ఉన్నాయి. అంతకుముందు భారీ వర్షాలు, వరదల్లో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని... వెంటనే పరిహారం చెల్లించి రబీలో పెట్టుబడులకు ఆసరా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీకి ర్యాలీగా బయలుదేరారు. నాలుగు రోజులుగా నీళ్లలో మునిగి దెబ్బతిన్న ధాన్యం కంకులు, పత్తి గూడ, ఇతర పంట ఉత్పత్తులతో టీడీపీ ప్రజాప్రతినిధుల ర్యాలీ చేపట్టారు. ప్లకార్డులతో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ప్రదర్శన చేశారు.

వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

యాదాద్రి భువనగిరి, నవంబర్ 30 : జిల్లాలోని తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని అటవీ ప్రాంతంలో ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకోని స్వామి వారి కల్యాణం అంగరంగా వైభవంగా జరిగింది. లక్ష్మీనరసింహస్వామి అమ్మవార్లకు నూతన పట్టువస్త్రాలతో అలంకరించి పచ్చని పందిరిలో ముత్యాల తలంబ్రాలు పోసి వేద బ్రహ్మణుల మంత్రోచ్చారణల మధ్య కల్యాణం కనులపండుగగా జరిగింది.

స్థానిక సర్పంచ్ పోగుల ఆంజనేయులు శ్రావణి దంపతులు కల్యాణ గట్టం నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారి ఎదురుక్కోలు నిర్వహించారు. అనంతరం దేవతామూర్తులకు ఓడిబియ్యం పోశారు. కల్యాణోత్సవానికి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఇతర మండలాల భక్తులు వేలాదిగా తరలివచ్చి స్థానిక గుండంలో స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకోని కల్యాణం తిలకించి ఆలయంలో పూజలు నిర్వహించారు.

వాసాలమర్రి గ్రామాన్ని సీఎం కేసీఆర్ దత్తత తీసుకున్న నేపథ్యంలో అటవీశాఖ రేంజర్ కిరణ్‌కుమార్ తన సిబ్బందితో కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. అటవీశాఖ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయం వరకు రోడ్డును పునరుద్ధరించడంతో పాటు త్రాగునీటి వసతి ఇతర సదుపాయాలను కల్పించారు.

ధర్మపురి క్షేత్రానికి పోటెత్తిన భక్తజనం

జగిత్యాల, నవంబర్ 30 : హరిహర క్షేత్రం, దక్షిణ కాశీగా భాసిల్లుతున్న ధర్మపురి క్షేత్రంలో సోమవారం కార్తీక పౌర్ణమి వేడుకలు అత్యంతం వైభవంగా జరిగాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వేలాది మంది భక్తులు గోదావరి నదిలో కార్తీక స్నానాలు ఆచరించారు. వేకువజామున 4 గంటల నుండే నది స్నానమాచరించి గోదావరిలో దీపాలను వదిలారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి భక్తులు ధర్మపురికి విచ్చేశారు. ఆలయంలో అభిషేకాది పూజలు, కుంకుమ అర్చనలు, నిత్యకల్యాణం పూజలు ఆచరించి సత్యనారాయణస్వామి వ్రతాలు చేశారు. వేద బ్రాహ్మణులకు దీపదానం చేశారు.

పదవి విరమణ పొందిన పోలీసులకు సన్మానం

కరీంనగర్ నవంబర్ 30 (నేటినిజం ప్రతినిధి):పోలీస్‌శాఖలో పదవి విరమణ పొందిన పోలీసులను సోమవారం నాడు కరీంగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి సన్మానించారు. పదవి విరమణ పొందిన పోలీసులు ఎస్ఐ బి చంద్రశేఖర్(కరీంనగర్ రూరల్), ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ ఖాజామజారుద్దీన్(సిటి ఆర్మ్డ్‌రిజర్వ్ కరీంనగర్)లను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

పదవి విరమణ పొందిన పోలీసులకు క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటిలో జమఅయిన మొత్తాల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి(పరిపాలన) జి చంద్రమోహన్, కరీంనగర్ రూరల్ సిఐ తుల శ్రీనివాసరావు, ఆర్.ఐ మల్లేశం, పోలీస్ అధికారుల అసోసియేషన్ అధ్యక్షులు యం.సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ అభివృద్ధిలో టిడిపిదే కీలక భూమిక
-పార్టీ అభ్యర్థులకు ఓటేయాలని బాబు వినతి

హైదరాబాద్,నవంబర్30(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ నగరం సర్వతోముఖాభివృద్ధి జరగాలంటే టీడీపీ అభ్యర్థులకు ఓటువేసి గెలిపించాలని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ట్విటర్‌లో కోరారు. బిల్‌గేట్స్, బిల్ క్లింటన్‌లను నగరానికి తీసుకువచ్చి ఐటీ కంపెనీలను స్థాపించిన ఘనత తమదేనని అన్నారు. ఐటిపరంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేశామని అన్నారు. ప్రజాశ్రేయస్సు పట్ల తమకున్న ఆకాంక్షల ఫలితమే సైబరాబాద్ అన్నారు. హైటెక్‌సిటీ, ఔటర్ రింగ్‌రోడ్, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, జినోమ్ వ్యాలీ.. ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించింది టీడీపీయే అన్నారు. ఉపాధి కల్పన, సంపదసృష్టి, సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగి ఎన్నో కుటుంబాల్లో వెలుగునింపామన్నారు. మళ్లీ నగరానికి పూర్వవైభవం రావాలంటే ప్రజలు సైకిల్ గుర్తుకు ఓటేసి, టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ట్విటర్‌లో కోరారు

బాలిక కుటుంబానికి అధికారుల పరామర్శ
అన్నిరకాలుగా ఆదుకుంటామని కలెక్టర్ భరోసా

కుమురం భీం ఆసిఫాబాద్,నవంబర్30(ఆర్ఎన్ఎ): జిల్లాలోని పెంచికల్‌పేట మండలం కొండపల్లి గ్రామంలో పులి దాడిలో చనిపోయిన బాలిక కుటుంబాన్ని అధికారులు పరామర్శించారు. పులిదాడిలో మృతిచెందిన బాలిక నిర్మల కుటుంబాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్, కవ్వాల్ ఫీల్డ్ డైరెక్టర్ వినోద్ కలిసి పరామర్శించారు. ప్రభుత్వపరంగా ఆదుకుంటామని భరోసానిచ్చారు. పులి ఆచూకీ కనుగొనేందుకు కొండపల్లి అటవీ ప్రాంతంలో అధికారులు పర్యటిస్తున్నారు. పులిని బంధించేందుకు బోన్లు ఏర్పాటు చేశారు. ఈనెల 11న దహెగాం మండలం దిగిడలో విఘ్నేష్ అనే యువకుడిపై పులి దాడి చేసి హతమార్చిన విషయం తెలిసిందే.. ఇది జరిగిన 18 రోజుల్లోనే జిల్లాలో మరొకరు పులికి బలి కావడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మూడ్రోజుల క్రితం పెంచికల్‌పేట్ మండలం అగర్‌గూడ శివారులో పెద్దవాగులో పులి సంచరిస్తుండగా యువకులకు కనిపించింది. అంతకు ముందు బెజ్జూరు, మంచిర్యాల జిల్లా వేమనపల్లి అటవీ ప్రాం తాల్లోనూ ఓ పులి కొందరి కంటపడింది. ఈ నేపథ్యంలోనే వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు ఎలా వెళ్లాలని స్థానికులు వణికిపోతున్నారు. దహెగాం అడవుల్లో పులిని బంధించేందుకు బోన్లు ఏర్పాటు చేసినా చిక్కడం లేదు. కాగజ్‌నగర్ డివిజన్‌లో మహారాష్ట్ర నుంచి వలస వచ్చిన ఆరు పులుల వరకు సంచరిస్తున్నాయి. తడోబా అందేరి టైగర్ రిజర్వులో పులులు సమీప గ్రామాల్లోకి వచ్చి దాడులు చేసిన ఘటనలు అనేకం.. ఈ క్రమంలో అటువంటి ఘటనలే ఇక్కడా పునరావృతం అవుతుండటంతో అక్కడి జనం భయాందోళన చెందుతున్నారు.

డిసెంబర్ 7 నుంచి డిగ్రీ ఫైన

ఓటర్ మహాశయా!

ఓటేద్దాం.. ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం

హైదరాబాద్ మహానగరంలో నగర పాలక సంస్థ (జి.హెచ్.ఎం.సి)

హైదరాబాద్ మహానగరంలో ఎన్నికల "నగారా" బల్దియా ఎన్నికలు డిసెంబర్, 1వ తేదీన 150 డివిజన్లలో జరగనున్నాయి. మొత్తం 74 లక్షల పై చిలుకు ఓటర్లు తమ ఓటు హక్కుని వినియోగించుకోవాల్సి ఉంది. ఒక్కో శాసన సభ 5-10 డివిజన్ల వరకు ఉన్నాయి. ఇంతవరకు ఏ గ్రేటర్ ఎన్నికల లోనూ దాదాపు 45 శాతానికి మించి పోలింగ్ జరుగలేదు అని గత రికార్డ్ చెబుతోంది. ఈ సారి కూడా ఓటింగ్ తక్కువ నమోదయ్యే పరిస్థితి కనపడుతోందని సర్వే నిపుణులు అంటున్నారు. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహించే వ్యవస్థ, నిర్వహణాధికారులు సజావుగా ఎన్నికలు నిర్వహించే క్రమంలో ప్రజలకు, కరోనా సెకండ్ వేవ్ నేపథ్యం, వ్యక్తిగత నిర్లక్ష్యం వల్లే రెండో దశలో కరోనా విజృంభించే అవకాశం ఉందని, డాక్టర్ల సూచనలు ప్రామాణికంగా తీసుకుని నిర్ధారించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ఎన్నికల నిర్వహణాధికారులు మాస్క్ ధారణ, భౌతిక దూరమే మనల్ని రక్షించే ఆయుధాలని, వార్త ప్రసార సాధనాలు, ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు ఓటు వేయడానికి వచ్చే ఓటర్లు తప్పనిసరిగా మాస్క్ ధరించి రావాలని, మాస్క్ ధరించని వారిని ఓటు వెయ్యడానికి అనుమతించరని, పోలింగ్ బూత్ల వద్ద శానిటైజర్లను ఏర్పాటు చేస్తున్నామని, ఓటేసి పోలింగ్ శాతాన్ని పెంచమని, ఓటుహక్కు హక్కు మాత్రమే కాదు, బాధ్యత కూడా అని ప్రజాస్వామ్య ప్రభుత్వంలో మన భారత రాజ్యాంగం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, సరైన నాయకుడిని ఎన్నుకోవాలని, కుల మతాలకు అతీతంగా సమాజ అభివృద్ధికి ఓటేయాలని, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ విజ్ఞప్తి చేయడం. చూస్తున్నాం. ముఖ్యంగా యువతను ఉద్దేశించి తప్పనిసరిగా పోలింగ్‌లో పాల్గొని ఓటు హక్కుని సద్వినియోగ పరచమని తరచుగా చెబుతుండటం గమనార్హం. ఇకపోతే అధికార ప్రతిపక్ష పార్టీలు తమ తమ సభ్యుల్ని ఎన్నికల బరిలో నిలబెట్టి హోరా హోరీగా మహా నగరమంతా తిరుగుతూ, ప్రచారంతో మాకు ఓటు వెయ్యండి. మీకు అది చేస్తాం ఇది చేస్తాం అంటూ ప్రలోభాలతో ప్రజలను మభ్యపెడుతూ, ప్రచారంలో అన్ని రాజకీయ పార్టీలు పోటా పోటీగా నీవా? నేనా? తాడో పేడో తేల్చుకోవాలని మాటల యుద్ధం చేసుకుంటూ ఓటర్లను రకరకాలుగా అవధులుదాటి ఒకరిని మించి ఒకరు ప్రజాకర్షక హామీలతో ఆశ చూపుతూ ఓట్లు దండుకునేందుకు, గ్రేటర్ వీరాన్ని దక్కించుకునేందుకు శత విధాలా ప్రయత్నించడం, ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఎన్నికల వేడి మహానగరంలో ఎన్నికల "నగారా" బల్దియా ఎన్నికలు పతాకస్థాయికి చేరిందనడంలో సందేహం లేదు. ఇది ఇలా ఉంటే ఈ ఏడాది ప్రారంభం నుండి కూడా కరోనా (కోవిడ్ 19) వలన జన జీవితం అస్తవ్యస్థమై దిగువ తరగతి, మధ్య తరగతి ప్రజలు, హైదరాబాద్ నగరంలో జీవించాలని వలస వచ్చిన ప్రజలు భృతి లేక, తినడానికి తిండి దొరకని పరిస్థితుల్లో తమ స్వస్థలాలకు తరలి పోవడం అందరికీ విదితమే. ఇంతకు క్రితం గత తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల ఓటింగ్ శాతం చూస్తే, తెలంగాణలో ఎన్నికల పోలింగ్ శాతం రాష్ట్ర వ్యాప్తంగా 73.20 శాతం పోలింగ్ శాతం నమోదైనట్లు, తెలంగాణ వ్యాప్తంగా పోలింగ్ శాతం పెరిగిందన్నారు. జిల్లాల పరంగా ఓటింగ్ సరళి చూస్తే హైదరాబాదు 48.89, ఓటింగ్ పోలవ్వడం చూస్తే హైదరాబాద్ నగరంలో జీవించే యువతి/యువకులు, వీరికి ఓటు హక్కును వినియోగించుకునే పర్వంలో అంత ఆసక్తి చూపించలేదన్నది ఓటింగ్ సరళి రుజువు చేసింది. నగరంలో జీవించే వీరికి ఓటు హక్కును వినియోగించుకునే పర్వంలో కొంత నిరాసక్తత చోటు చేసుకుందనడంలో సందేహం లేదు.

గత చరిత్ర

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేందుకు జరిగిన అనేకమైన పోరాటాల్లో ఎందరో దేశభక్తులు పాల్గొన్నారు. ప్రపంచ రాజకీయాల నేపథ్యంలోనూ, భారతీయ స్వాతంత్ర్య పోరాటాల ఫలంగానూ దేశానికి 1947 ఆగస్టు 14న అర్ధరాత్రి సమయంలో స్వాతంత్ర్యం వచ్చింది. తదనంతర పరిణామక్రమంలో, భారదేశానికి రాజ్యనిర్మాణానికై, 26.11.1949న 70 సంవత్సరాల క్రితం నవంబర్ 26, 1949 భారత రాజ్యాంగ సభ, మన రాజ్యాంగాన్ని స్వీకరించింది. రాజ్యాంగం రెండు నెలల తరువాత, జనవరి 26, 1950న - రిపబ్లిక్ డేగా జరుపుకుంది. భారత రాజ్యాంగం ద్వారా, భారత దేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చింది. 1950 జనవరి 26న భారత రాజ్యాంగాన్ని అమలుపరిచిన తరువాత స్వతంత్ర భారతదేశం సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. ప్రతి సంవత్సరం ఆ రోజును గణతంత్ర దినంగా జరుపుకుంటాం. భారత ప్రభుత్వ నిర్మాణం ఎలా ఉండాలి, పరిపాలన ఎలా జరగాలి అనే విషయాలను రాజ్యాంగం నిర్దేశించింది. శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయ వ్యవస్థల ఏర్పాటు, ఆయా వ్యవస్థల అధికారాలు, బాధ్యతలు, వాటి మధ్య సమన్వయం ఎలా ఉండాలో కూడా నిర్దేశిస్తోంది. అవతారిక 448 అధికరణాలు, 12 షెడ్యూళ్ళతో కూడిన గ్రంథం ఇది. రాజ్యాంగం భారత ప్రభుత్వ వ్యవస్థ, రాష్ట్రాలు, రాష్ట్రాల నిర్మాణం, కేంద్ర రాష్ట్ర సంబంధాలు, కేంద్ర రాష్ట్రాల విధులు, అధికారాలు, స్థానిక సంస్థలు, ఎన్నికలు మొదలైన విషయాలను నిర్వచించింది.

పాలన పై పౌరుల నియంత్రణ:

ప్రజాస్వామ్య విధానంలో ప్రజలే ప్రభువులు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, ప్రజల అవసరాలను తీర్చడానికి బాధ్యత వహిస్తుంది. ప్రజల అవసరాలను తీర్చని ప్రభుత్వాన్ని ఎన్నికల ద్వారా మార్చే హక్కు ప్రజలకుంటుంది. అదే విధంగా ప్రభుత్వ పాలన వ్యవస్థలో పరస్పర సంబంధాలను నెలకొల్పుకోవడం, వాటిపై నియంత్రణాధికారం ప్రజలు కలిగి ఉంటారు. ఈ విధమైన సంబంధాలు, నియంత్రణ పాలనా వ్యవస్థ, పాలకులు బాధ్యతాయుతంగా పనిచేయడానికి దోహదపడుతుంది. పాలనపై ప్రజల నియంత్రణ అనేది ప్రజాస్వామ్యానికి, ప్రభుత్వం చెల్లించాల్సిన మూల్యం. ప్రజలకు పాలనా వ్యవస్థకు మధ్యయుండే ఎడతెగని సంబంధమే ఓటు హక్కు. ప్రజల చేతిలో అది ఒక వజ్రాయుధం. పాలన వ్యవస్థలు లంచగొండి తనం అవినీతి, పక్షపాతం, నిర్లక్ష్య వైఖరి అసమర్థత వంటి లక్షణాలు కల్గియుండడం, ప్రజల అవసరాలకు అనుగుణంగా విధానాలు రూపకల్పన చేయలేకపోవడం, ప్రభుత్వ కార్యకలాపాల ఫలితాలు దిగువ స్థాయి బలహీన పాలక వర్గాలకు కాక ధనవంతులైన వర్గాలు దక్కించుకోవడం వంటి సమస్యల వల్ల "ఓటు హక్కు అనే వజ్రాయుధాన్ని" ఉపయోగించి పాలనపై నియంత్రణ సాధించుకునే అవకాశం. భారత రాజ్యాంగం కల్పించిన సౌకర్యం. సజావుగా పరిపాలన కొనసాగించలేని ప్రభుత్వాలను ఓటుహక్కు వినియోగించుకుని వారిని తొలగించుకునే అధికారం ప్రజల చేతిలో ఉన్న వజ్రాయుధంగా పేర్కొనబడింది.

హైదరాబాదు నగరపాలక సంస్థ

అది 1948 సెప్టెంబర్, 17 అప్పటి వరకు రాచరిక పాలనలో ఉన్న హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనమైంది. ఆ తర్వాత ప్రజాస్వామ్య పద్ధతిలో దేశ వ్యాప్తంగా ఎన్నికలు జరిగాయి. వాటితో పాటె హైదరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగాయి. దీంతో హైదరాబాదీలు మొదటిసారి తమ ఓటు హక్కుని వినియోగించారు. హైదరాబాద్ మహానగర పాలక సంస్థ గతంలో (ఎం.సి.హెచ్) హైదరాబాద్, సికింద్రాబాద్ లలోని ప్రజల అవసరాలను తీర్చడంకోసం ఏర్పడిన సంస్థ. ఇది ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఉంది. దీనిని హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ (హెచ్.ఎం.డి.ఎ) నిర్వహిస్తుంది. హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలోని 64 (ఎక్స్ అఫీషియల్) సభ్యులు, 5గురు లోకసభ ఎంపీలు జిహెచ్ఎంసి అధికారక ఎన్నికలలో పాల్గొంటారు. 1951 నుంచి 1954 వరకు హైదరాబాద్ కార్పొరేషన్‌కి మాడపాటి హనుమంతరావు తొలి మేయర్‌గా పనిచేశారు. నిజాం పరిపాలనలో ఆంధ్రోద్యమం, గ్రంధాలయ స్థాపన తదితర కార్యక్రమాలు చేపట్టిన ధీశాలి మాడపాటి హనుమంతరావు. నిజాం సంస్థానంలో క్లర్క్ స్థాయి నుంచి హైదరాబాద్ నగర తొలి మేయర్‌గా ఎదిగారు. 1952-53, 1953-54లలో హైదరాబాద్ మేయర్‌గా ఎన్నికయ్యారు. 1958లో రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మన్‌గా ఆరేళ్ళు కొనసాగారు. విద్యాభివృద్ధికి చేసిన కృషికిగాను నారాయణగూడలోని మాడపాటి హన్మంతరావు బాలికోన్నత పాఠశాల ఇప్పటికీ ప్రాచుర్యంలో ఉంది. 1956లో ఎం.సి.హెచ్ ఏర్పడినా, అప్పుడు ఎన్నికలు జరుగలేదు. ప్రత్యేక అధికారితోనే బల్దియా పాలన సాగింది. 1960లో మొదటిసారి బల్దియాకు ఎన్నికలు జరిగాయి. రెండవసారి 1964లో, మూడవసారి 1968లో ఎన్నికలు జరిగాయి. 1968 నుంచి 1986 వరకు ప్రత్యేక అధికారి పాలన కొనసాగింది. 2002లో తిరిగి 2002లో బల్దియాకు ఎన్నికలు జరిగాయి. మళ్ళీ 2007లో ఎన్నికలు నిర్వహించారు. అప్పటి నుండి (జి.ఎం.సి.హెచ్)గా మారింది. గ్రేటర్ ఏర్పాటు అనంతరం రెండేళ్లకు 2009లో ఎన్నికలు జరిగాయి. 2009 నుంచి 2014 వరకు పాలక మండలి కొనసాగింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం తర్వాత మళ్ళీ 2016 ఫిబ్రవరి, 2వ తేదీన ఎన్నికలు జరిగాయి. 2016 ఫిబ్రవరి 11వ తేదీ ప్రస్తుత మండలి కొలువు తీరింది. వీరి పదవి కాలం ఫిబ్రవరి, 10వ తేదీ 2021 వరకు ఉంది. బల్దియాలో ప్రస్తుతం డిసెంబర్, 1వ తేదీన 8వ సారి జరుగుతున్న ఎన్నికలు.

ఓటు హక్కు వజ్రాయుధం మనందరం భాగస్వాములవుదాం

ప్రజాస్వామ్య దేశంలో ప్రగతి పథంలో ముందుకు పోవాలంటే, దేశంలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుటకు ఎన్నికల సంఘం కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ సమర్ధవంతంగా, బాధ్యతా యుతంగా పనిచేయవలసి యుంటుంది. అందుకు అధికార, ప్రతిపక్ష పార్టీలు ఆరోగ్యకరమైన మద్ధతు, సహకారం ఎంతో అవసరం. అప్పుడే ఈ ఎన్నికల సంఘం ఎన్నికలను విజయవంతంగా నిర్వహించుటకు అవకాశం ఉంటుందన్నది సుస్పష్టం. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ విధాన రూపకల్పనలో, అమలులో ప్రజలు భాగస్వాములు కావడమనేది అత్యంత ప్రధానమైనది. ప్రజలకు నాణ్యమైన సేవలను, వస్తువులను సమర్ధవంతంగా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలు. ప్రజలకు విద్య, ఆరోగ్యం, త్రాగునీరు, ఆర్థిక భద్రత , మౌలిక వసతులు, శాంతి భద్రతలు నెలకొల్పుట వంటి సేవలను అందించడం వల్ల పాలన మనుగడ కొనసాగుతుంది. ఈ విషయంలో ప్రజలు, పాలన అత్యంత దగ్గరి సంబంధాలను కల్గియుండాలి. ప్రజలకు సేవలను కల్పించడంలో కేంద్ర రాష్ట్ర పాలన వ్యవస్థల కన్నా స్థానిక ప్రభుత్వ వ్యవస్థలు అధిక ప్రాధాన్యతను కల్గియుంటాయి. ఎందుకంటే ప్రజలకు దగ్గరగా ఉండడం వల్ల, వారు తమకు కావలసిన సేవలను పొందడానికి తరుచుగా స్థానిక ప్రభుత్వ పాలన వ్యవస్థలను సంప్రదించడం జరుగుతుంది. ఈ వసతి సౌకర్యాలను ప్రజలు ఆయా పాలనవ్యవస్థల ద్వారా లబ్ది పొందాలంటే, అందుకు పౌరుడు వినియోగదారుడిగా మారాలి. స్థానికంగా పాలన వ్యవస్థ సేవలను ప్రజలు వినియోగించుకోవడానికి ఉదాహరణకు త్రాగునీటి కొరకు గ్రామ పంచాయతీ/మున్సిపాలిటీ/కార్పొరేషన్ వద్దకు వెళ్ళాలి. లేదా ఒక ఇంటిలోని వ్యక్తి అనారోగ్యం పాలైతే ఆరోగ్య పరీక్షలు, వగైరా కొరకు ప్రభుత్వ హాస్పిటల్ కు పరిగెత్తాలి. ఈ విధమైన సేవలను పాలన వ్యవస్థ నుండి పౌరుడు పొందడానికి, వినియోగదారుడుగా సరైన సేవలను అందుకోవడానికి ప్రతి పౌరుడు అతను లేదా ఆమె వయస్సు 18 సంవత్సరాల వయస్సు రాగానే ఓటరుగా నమోదు చేసుకోవాలి. 18 సంవత్సరాలు నిండి యున్నప్పటికీ, మనదేశంలో 18 సంవత్సరాలు నిండి యున్న యువతి/యువకులు ఓటర్‌గా నమోదు చేసుకోవాలన్న ఆసక్తి చూపించలేక పోవడానికి కారణం కొంత నిరక్షరాస్యత తోడైతే విద్యనభ్యసించిన వారు ఉన్నత విద్య పూర్తి కావడం, భృతి లక్ష్యంగా, ఆ దిశగా అడుగులు వేస్తుండడం, ఇంకా దేశ, రాష్ట్ర, స్థానిక రాజకీయ పరిస్థితుల పట్ల అవగాహనా రాహిత్యం, అంతేకాక ప్రస్తుత రాజకీయ పరిణామాల పట్ల చులకన భావం. ఆ పరిణామాలు సంస్కరించుకునే క్రమంలో భాగంగా భవిష్యత్తు ప్రదాతలైన నేటి భావి తరం యువతి యువకులు, భారత పౌరులుగా ప్రతి పౌరుడు తనంత తానుగా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా సంసిద్ధులు కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ప్రతి ఒక్కరూ, భారతదేశ పౌరులుగా మేము సైతం అంటూ, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, తర తరాలుగా నెలకొనియున్న మనదేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని, విలువలను నిలబెడుతామని, మతం, జాతి, కులం, వర్ణం, భాష లేదా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ప్రతి పౌరుడు అతను లేదా ఆమె వయస్సు 18 సంవత్సరాల వయస్సు రాగానే ఓటరుగా నమోదు చేసుకోవాలి అన్నది పెరిగిన సాంకేతికరణ నేపథ్యంలో ఇంటి నుండే ఎన్నికల వెబ్ సైట్ ద్వారా తనిఖీ చేసుకోవడం, మార్పులు చేర్పులుంటే ఎన్నికల వెబ్ సైట్‌లో పొందుపరిచిన ఫారం పూర్తిగా నింపి వెబ్ సైట్ ద్వారా కానీ, ఫీజికల్ కాపీని ఎన్నికల కార్యాలయానికి పంపి సరిచేసుకునే వెసులుబాటుని సద్వినియోగ పరుచుకోవడం ద్వారా మార్గం సుగమం చేసుకునే సౌకర్యం ఉంది. అన్న విషయం తెలుసుకోవడం ప్రతి పౌరుడి యొక్క లక్ష్యం. అర్హులైన వారు యువ ఓటర్లు, ఉత్సహంగా ఓటర్‌గా నమోదు చేసుకున్నప్పటికీ, మొన్నటి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో లక్షల్లో ఓట్ల గల్లంతు జరిగిన దరిమిలా, వారందరూ ఉద్యుక్తులై తమ స్థానాల్లో ఉన్న ఓటు ఎందుకు లేదో అని ఎవరికీ వారు విద్యుక్త ధర్మంగా పరిష్కరించుకోవాకోవాల్సిన బాధ్యత ఉంది. భారతీయ పౌరుడిగా పరిష్కరించుకోవాలన్న విద్యుక్త ధర్మంగా గుర్తించండి. ఓటర్లు ఉత్సహంగా ఓటు హక్కును వినియోగించుకోవడం అన్నది వారికి కేంద్రంలో, రాష్ట్రంలో, స్థానికంగా ప్రభుత్వ సారధ్యం వహించే అధికారం, ఆదిపత్యం, పరిపాలనపై నిఘా వేసి, వారు తప్పు దోవలో వెళుతున్నప్పుడు పరిధులకు లోబడి రాష్ట్ర హైకోర్ట్‌ను, కేంద్ర సుప్రీమ్‌కోర్టును ఆశ్రయించి కట్టడి చేసి విధముగా మన భారత రాజ్యాంగం కల్పించిన న్యాయవ్యవస్థ ఉంది. పార్లమెంట్ ఎన్నికలు దేశవ్యాప్తంగా జరుపబోయే నేపథ్యం, కొన్ని రాష్ట్రాలకు ధఫాల వారీగా ఎదో ఒక రాష్ట్రం/రాష్ట్రాలలో ఎన్నికలు, ఉప ఎన్నికలు ఎక్కడో, అక్కడ జరుగుతూనే ఉంటాయి. ఆ పరిణామాలు సంస్కరించుకునే క్రమంలో భాగంగా భవిష్యత్తు ప్రదాతలైన నేటి భావితరం యువతి యువకులు, భారత పౌరులుగా ప్రతి పౌరుడు తనంత తానుగా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా సంసిద్ధులు కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

ఓటర్ మహాశయా !
ఓటేద్దాం.. ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం !
యువతా... మీదేగా,
ఈ నగర భవితా! నిద్రావస్థను వీడి ... జర... మేలుకోండి.

మహా నగరం కేంద్రంగా 6 లక్షల మంది విద్యావంతులైన ఐ.టి ఉద్యోగులున్నారు. వీరిలో 35 శాతం మందికి ఓటు హక్కు ఉందనీ, 10 శాతం కూడా ఓటు వేసేందుకు ముందుకు రావడము లేదని గణాంకాలు చెబుతున్నాయి. విదేశీ సంస్థలకు సంబంధించిన ప్రాజెక్ట్ పనులు చేసేవారికి విరామం లేకపోవడం తదితర కారణాల వల్ల ఓటు వేసేందుకు ఆసక్తి చూపడం లేదనీ, కోవిడ్ కారణంగా ఈ ఏడాది వర్క్ ఫ్రమ్ హోమ్‌తో అంతా ఇళ్లకే పరిమితమయ్యారు. కనుక గ్రేటర్ ఎన్నికల్లో అధిక సంఖ్యలో పాల్గొని వారి ఓటుతో సత్తా చాటే అవకాశం ఉండవచ్చు. నగరంలో అనేకానేక వాణిజ్య సంస్థలు, పరిశ్రమలు, తదితరములు ఉంటాయి. కనుక దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ఉద్యోగ నిమిత్తం వచ్చిన విద్యావంతులు ఈ సారి నగరంలో జరిగే గ్రేటర్ ఎన్నికలలో ఓటు వేసేందుకు తరలి వచ్చి ఓటు హక్కును ఉపయోగించుకోవడం ద్వారా ఓటు శాతాన్ని పెంచడం జరగుతుంది. తద్వారా నగరంలో నివసించే ప్రజానీకానికి సజావుగా పరిపాలించే వ్యక్తులకు అధికారం అప్పగించే నిర్ణయం జరగుతుంది. నగరంలో అనేక ప్రాంతాల నుండి తరలి వచ్చిన దిగువ, మధ్య తరగతి ప్రజానీకానికి కావలిసిన పౌర సేవలు ప్రజలకు విద్య, ఆరోగ్యం, త్రాగునీరు, ఆర్థిక భద్రత, మౌలిక వసతులు, శాంతి భద్రతలు నెలకొల్పుట వంటి సేవలను అందించడం వల్ల పాలన మనుగడ కొనసాగుతుంది. తద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు సుసంపన్నంగా వర్ధిల్లుతారన్నది సత్యం.

జై జన్మ భూమి , జై జై రాష్ట్ర రాజధాని హైదరాబాద్.

-శారదా శృంగేరి
94902 61119

వాడీవేడీగా అసెంబ్లీ శీతాకాల సమావేశాలు

చంద్రబాబు సహా13 మంది టిడిపి నేతల ఒకరోజు సస్పెన్షన్ సభలో ఆవేశంతో ఊగిపోయిన చంద్రబాబు పోడియం వద్ద బైఠాయింపు...బాబు తీరుపై సిఎం జగన్ మండిపాటు

అమరావతి,నవంబర్30(ఆర్ఎన్ఎ): ఎపి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు వాడీవేడిగా సాగాయి. తొలిరోజే సస్పెన్షన్లు చోటు చేసుకున్నాయి. విపక్షనేత చంద్రబాబు సహా13 మంది టిడిపి నేతలను ఒకరోజు సస్పెండ్ చేశారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ చంద్రబాబు అసెంబ్లీలో ఆగ్రహానికి గురికావడమే గాకుండా...అసెంబ్లీ పోడియం ముందు బైఠాయించారు. బాబు తీరును అధికార పార్టీ నేతలు తప్పు పట్టారు. చంద్రబాబు డ్రామాలు ఆడుతున్నారని సిఎం జగన్ సహా నేతలు విమర్శించారు. సభా కార్యక్రమాలకు అంతరాయం కలగించిన టీడీపీ సభ్యులను స్పీకర్ అసెంబ్లీ నుంచి ఒకరోజు పాటు సస్పెండ్ చేశారు. చంద్రబాబుతో పాటు టీడీపీ ఎమ్మెల్యేలు, బాల వీరాంజనేయులు, నిమ్మల రామానాయుడు, సాంబశివరావు, ఆదిరెడ్డి భవాని, గ్దదె రామ్మోహన్, మంతెన రామరాజు, అచ్చెన్నాయుడు, బీ అశోక్, పయ్యావుల కేశవ్, వెలగపూడి రామకృష్ణ బాబు, బుచ?చయ్య చౌదరి, జోగేశ్వరరావు, సత్యప్రసాద్ సస్పెండ్ అయ్యారు. సభ నుంచి బైటకు వచ్చి అసెంబ్లీ ప్రధాన ద్వారం ముందు చంద్రబాబు, టీడీపీ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు సభలో ఆవేశంతో ఊగిపోయారు. అధికార పక్షంవైపు వేలు చూపిస్తూ వాగ్యుద్ధానికి దిగారు. టీడీపీ సభ్యులు అరుపులు, కేకలతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. నిమ్మల రామానాయుడికి మాట్లాడే అవకాశం ఇచ్చినా వినియోగించుకోకుండా టీడీపీ సభ్యులు గలాటా సృష్టించడంపై అధికార పార్టీ సభ్యులు మండిపడ్డారు. తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు చంద్రబాబు సభను పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. వ్యవసాయరంగంపై చర్చ సందర్భంగా మంత్రి కన్నబాబు సభ ముందు పూర్తి వివరాలు ఉంచారు. మంత్రి ప్రసంగం ముగిసిన తర్వాత మాట్లాడేందుకు టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడికి స్పీకర్ అవకాశం ఇచ్చారు. అయితే టీడీపీకే చెందిన పయ్యావుల కేశవ్.. రామానాయుడు మాట్లాడకుండా అడ్డుపడ్డారు. మీ పార్టీకి చెందిన సభ్యుడిని మాట్లాడకుండా అడ్డుకోవడం సబబు కాదని కేశవ్‌కు స్పీకర్ నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. దీంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జోక్యం చేసుకుని వివరణ ఇచ్చారు. టీడీపీ సభ్యులు అవగాహన లేకండా మాట్లాడడం సమంజసం కాదని అన్నారు. తర్వాత కూడా టీడీపీ సభ్యులు గందరగోళం సృష్టించారు. అంతకుముందు శాసనసభ నుంచి టీడీపీ సభ్యులు వాకౌట్ చేశారు. పంచాయతీ రాజ్ చట్ట సవరణ బిల్లుపై చర్చించకుండా ఆమోదించినందుకు నిరసనగా వారు సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. వ్యవసాయం రంగంపై చర్చ కావాలని వాయిదా తీర్మానం ఇచ్చిన టీడీపీ.. అదే అంశంపై చర్చ జరుగుతుంటే వాకౌట్ చేయడం ఆశ్చర్యానికి గురిచేసింది. ఇదే అంశంపై మంత్రి కన్నబాబు మాట్లాడుతూ.. టీడీపీకి అమరావతి రైతులే తప్ప మిగతా రైతులు కనిపించడం లేదని వ్యాఖ్యానించారు. చంద్రబాబులా నటించడం తమ ముఖ్యమంత్రికి రాదని టీడీపీకి చురక అంటించారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని సీఎం జగన్ నెరవేరుస్తున్నారని చెప్పారు. బీఏసీ సమావేశం తర్వాత మధ్యాహ్నం 12 గంటల సమయంలో శాసనసభ సమావేశాలు తిరిగి ప్రారంభమయ్యాయి. పలు కీలక బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. పంచాయతీరాజ్ చట్టసవరణ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది. దీనిపై విపక్ష టీడీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు.

మన్సూరాబాద్‌లో మంత్రి జగదీశ్వర్ రెడ్డి సమావేశాలు

టిఆర్ఎస్ నేతలను అడ్డుకున్న బిజెపి కార్యకర్తలు

హైదరాబాద్,నవంబర్30(ఆర్ఎన్ఎ): మన్సూరాబాద్ డివిజన్‌లో ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. మంత్రి జగదీశ్ రెడ్డి ఉన్న ఇంటిని బీజేపీ కార్యకర్తలు ముట్టడించారు. సూర్యాపేట నుంచి వచ్చిన వాళ్లంతా డివిజన్ నుంచి వెళ్లిపోవాలంటూ బీజేపీ అభ్యర్థి కొప్పుల నరసింహారెడ్డి నిరసనకు దిగారు.

మంత్రి జగదీశ్ రెడ్డి, ఎల్బీ నగర్ ఎమ్మల్యే సుధీర్‌రెడ్డి తక్షణం ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని వేడుకున్నారు. చేతులెత్తి మొక్కుతూ.. దయచేసి డివిజన్ నుంచి వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

బీజేపీ కార్యకర్తలను టీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీంతో అక్కడి నుంచి మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వెళ్లిపోయారు.

గ్రేటర్ ఎన్నికల ప్రచార సమయం ముగిసిన తరవాత ప్రచారమే కాదు.. ఎలాంటి సమావేశాలు నిర్వహించరాదు.. అయితే విద్యుత్ శాఖా మంత్రి జగదీష్ రెడ్డి మాత్రం మన్సూరాబాద్ కాలనీ వాసులతో రహస్యంగా సమావేశమవుతున్న విషయం బయటకు పొక్కింది. విషయం తెలుసుకున్న స్థానిక బీజేపీ అభ్యర్థి కొప్పుల నర్సింహా రెడ్డి, కొందరు కార్యకర్తలతో కలసి మంత్రి ఉన్న ప్రాంతానికి తరలివెళ్లారు. బీజేపీ కార్యకర్తలు వచ్చారని తెలియడంతో మంత్రి జగదీశ్వర్ రెడ్డి ,ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వెనుదిరిగారు. ఈ వ్యవహారంపై బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమయం ముగిశాక కోడ్ ఉల్లంఘించి ఎలా ప్రచారం చేస్తారని బీజేపీ నాయకులు ప్రశ్నించారు. ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని వారు పేర్కొన్నారు.

అన్నీ దానముల కంటే అన్నదానం మహా గొప్పది

ఇలాంటి పుణ్య కార్యక్రమాన్ని ప్రారంభించిన తోట రామ్ కుమార్
శ్రీ లక్ష్మీనర్సింహస్వామి జాతరకు వచ్చే భక్తులకు అన్నదానానికి 1లక్ష రూపాయల విరాళం అందజేసిన టి .ఆర్. కె

రాజన్న సిరిసిల్లా, నవంబర్ 30 (నేటినిజం ప్రతినిధి):రుద్రంగి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతరకు వచ్చే భక్తులకు టి ఆర్ కె చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వరంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి టి ఆర్ కె చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మొట్టల మహేష్ కుమార్ ఆధ్వర్యంలో టి ఆర్ కె ట్రస్ట్ వర్కింగ్, ఆఫీస్, ఎంక్వయిరీ టీం సభ్యులు పాల్గొని భక్తులకు కు అన్నదానం చేశారు. అనంతరం ట్రస్ట్ డైరెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ రుద్రంగి లక్ష్మీనరసింహస్వామి జాతరకు రుద్రంగి మండల కేంద్రంలోనే కాకుండా పలు ప్రాంతాల నుండి భక్తులు ప్రతి ఏడాది విచ్చేసి స్వామివారి కల్యాణాన్ని తిలకించి రథోత్సవంలో పాల్గొంటారని.... సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం అన్నదానం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. భక్తులకు కడుపునిండా అన్నం పెట్టాలని మహా పుణ్య కార్యక్రమాన్ని టిఆర్ కె ట్రస్ట్ వ్యవస్థాపకులు తోట రామ్ కుమార్ చేపట్టడం చాలా అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి ఎంపీపీ స్వరూపారాణి మహేష్, మా